

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 15-09-2025 | సంపుటి - 27 | సంచిక - 123 | రూ : 4 | పేజీలు: 8




2లో

## హైదరాబాద్‌లో వర్షం
## రహదారులు జలమయం

## హిందీని ఆ ఒక్క రంగానికే
## పరిమితం చేయొద్దు: అమిత్ షా

- సైన్స్, టెక్నాలజీ, న్యాయ రంగాల్లోనూ హిందీ వాడాలన్న అమిత్ షా
- ప్రాంతీయ భాషలకు హిందీ పోటీ కాదు, స్నేహితురాలు మాత్రమేనని స్పష్టం
- తమ మాతృభాషల్లోనే లేఖలు రాయాలంటూ సీఎంలకు కేంద్ర హోంమంత్రి పిలుపు
- అంతర్జాతీయ వేదికలపై హిందీకి మోదీ గౌరవం పెంచారని ప్రశంస
- పిల్లలకు మాతృభాషలోనే బోధించాలని తల్లిదండ్రులకు సూచన



2లో

## వాహనాల వరద



- రాష్ట్రంలో 1.77 కోట్లకు చేరిన సంఖ్య
- 23 లక్షలు దాటిన కార్లు
- ఏటా కొత్తగా రోడ్డెక్కుతున్నవి 9 లక్షలకు పైమాటే
- 2014తో పోలిస్తే 150 శాతం వృద్ధి,

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల వాహనాల సంఖ్య 1.77 కోట్లు దాటింది. ఇందులో ప్రతి మూడు వాహనాల్లో రెండు మోటారు సైకిళ్లు. కార్లు రెండో స్థానంలో ఉన్నాయి. ఆ తర్వాత మూడో స్థానంలో ట్రాక్టర్లు, ట్రైలర్లు.. నాలుగో స్థానంలో గూడ్స్ వాహనాలు, ఐదో స్థానంలో ఆటోలున్నాయి. 2014లో ఉన్న 71.52 లక్షల వాహనాలతో పోలిస్తే ప్రస్తుతం 150 శాతం పెరిగాయి. 2025 మార్చి 31 వరకు రాష్ట్రంలో మొత్తం వాహనాలు 1.73 కోట్లు ఉండగా ఆగస్టు 31 నాటికి ఆ సంఖ్య కోటి 77 లక్షలు దాటింది. సుప్రీంకోర్టు నియమించిన రోడ్డు భద్రత కమిటీ ఇటీవల రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా వాహనాల లెక్కల్ని రాష్ట్ర రవాణా శాఖ వెల్లడించింది.

### ప్రతి నెలా కొత్తగా రోడ్డెక్కేవి 77,500

ప్రతి సంవత్సరం సగటున 9.3 లక్షల కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయి. నెలకు సుమారు 77,500 వాహనాలు వస్తున్నాయి. సరకుల్ని రవాణా చేసే గూడ్స్ బండ్ల సంఖ్య కూడా భారీగానే పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 6.56 తరువాయి 2లో

## రోజుకు లక్ష మంది రాకపోకలు..
# తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మించాలి



- తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు
- రోజుకు లక్ష మంది ప్రయాణికుల సామర్థ్యంతో నిర్మాణం
- హెలిప్యాడ్, మాల్స్, మల్టీప్లెక్స్‌లతో కూడిన డిజైన్లు
- భవిష్యత్ అవసరాల కోసం ప్రతి బస్సుకు ఈవీ చార్జింగ్ సౌకర్యం
- బస్ స్టేషన్ నమూనాలను పరిశీలించి అధికారులకు సీఎం సూచనలు
- రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లను ఆధునీకరించాలని ఆదేశం

రోజురోజుకు పెరుగుతున్న యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మించాలని, అన్ని సౌకర్యాలతో ఆకట్టుకునేలా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం నాడు క్యాంపు కార్యాలయంలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, ఏపీఎస్ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు... నూతనంగా నిర్మించే బస్ స్టేషన్‌లో సుమారు 150 బస్సులు ఒకేసారి నిలిపి ఉంచేలా బస్ బే ఉండాలని, తరువాయి 2లో




## భారత్-పాక్ మ్యాచ్‌పై
# కేంద్రం క్లారిటీ..

### బాయ్‌కాట్ చేసే ప్రసక్తే లేదు!

- భారత్-పాక్ మ్యాచ్‌ను బహిష్కరించాలంటూ సోషల్ మీడియాలో డిమాండ్లు
- పహల్గాం దాడి బాధితుల కుటుంబాల నుంచి కూడా ఇదే తరహా విజ్ఞప్తి
- మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసేది లేదని తేల్చేసిన కేంద్ర ప్రభుత్వం
- క్రీడలను, ఉగ్రవాదాన్ని వేర్వేరుగా చూడాలని మంత్రి కట్టర్ హితవు

2లో

## 'జూబ్లీహిల్స్'లో
# గెలిచి తీరాలి..



2లో

- పథకాలు, పనులపై ఇంటింటికి వెళ్లి ప్రచారం
- పోలింగ్ కేంద్రాల వారీగా ప్రణాళికలు
- నియోజకవర్గ నేతలకు, మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- అభ్యర్థి ఎంపికను అధిష్ఠానం చూసుకుంటుందని స్పష్టీకరణ

## కాంగ్రెస్ పార్టీ
## పాకిస్థాన్ కు వంతపాడింది



2లో

- కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ ప్రధాని మోదీ
- జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టి పాకిస్థాన్‌కు మద్దతిచ్చిందన్న ప్రధాని
- ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచిందని ఆరోపణ
- అసోంలో చొరబాటుదారులకు ఆ పార్టీయే రక్షణ కల్పించిందని విమర్శ
- 1962 చైనా యుద్ధంలో అసోంను కాంగ్రెస్ వదిలేసిందని ధ్వజం
- అసోంలో గిరిజనుల హక్కులను బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందని వెల్లడి

ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని
## కేంద్రమే నిర్వహిస్తోంది

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

2లో



# నేటి నుంచి వృత్తి విద్యా కళాశాలల బంద్



- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై యాజమాన్యాల నిర్ణయం
- సెలవులు ప్రకటించిన పలు ఇంజినీరింగ్ కళాశాలలు
- సమాఖ్య ప్రతినిధులతో అర్ధరాత్రి దాకా సర్కారు చర్చలు.. నేడు మరోమారు

2లో



## 'అలయ్ బలయ్'
## సీఎం రేవంత్ రెడ్డికి
## ఆహ్వానం అందజేసిన దత్తాత్రేయ

2లో

# కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ కు వంతపాడింది: ప్రధాని మోదీ

కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ భద్రతను పణంగా పెట్టి, జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసి కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌కు కొమ్ముకాసిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ కాంగ్రెస్ విధానాలపై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచిందని మోదీ ఆరోపించారు. "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం పెట్రేగిపోయింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ, మన సైన్యం స్థైర్యాన్ని దెబ్బతీసేలా పాకిస్థాన్ వాదనలకు కాంగ్రెస్ వంత పాడింది. మన సైన్యానికి అండగా నిలవాల్సింది పోయి, పాక్ సైన్యానికి మద్దతుగా నిలిచింది" అని ప్రధాని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారి గొంతును కాంగ్రెస్ బలోపేతం చేస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అసోంలోని మరో ప్రాంతమైన గోలాఘాట్‌లో జరిగిన సభలో చొరబాట్ల అంశాన్ని మోదీ ప్రస్తావించారు. దశాబ్దాలుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులకు రక్షణ కల్పించిందని విమర్శించారు. దీనివల్ల అసోం జనాభా స్వరూపంలో పెను మార్పులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యతిరేక శక్తులను కాపాడటమే కాంగ్రెస్ విధానమని ఆయన ఆరోపించారు. 1962 చైనా యుద్ధం నాటి పరిస్థితులను కూడా మోదీ గుర్తుచేశారు. "అప్పటి ప్రధాని నెహ్రూ అనుసరించిన విధానాల వల్ల చైనా సైనికులు దూసుకువస్తున్నప్పుడు అసోంను, ఈశాన్య రాష్ట్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది. ఆనాటి నిర్లక్ష్యం మిగిల్చిన గాయాలు అసోం ప్రజల మనసుల్లో ఇంకా పచ్చిగానే ఉన్నాయి" అని మోదీ అన్నారు. అయితే, తమ బీజేపీ ప్రభుత్వం అసోంను చొరబాటుదారుల నుంచి విముక్తం చేసేందుకు కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. స్థానిక గిరిజనుల హక్కులను కాపాడేందుకు వారికి భూమి పట్టాలు అందిస్తూ భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన వివరించారు.

## రోజుకు లక్ష మంది రాకపోకలు... తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మించాలి

(మొదటిపేజీ తరువాయి)

హెలిపాడ్ సౌకర్యంతోపాటు, రోప్ వే, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మాల్స్, మల్టీ ప్లెక్స్‌లతో డిజైన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. రెండు బస్ ఎంట్రీలు, ఎగ్జిట్ వేలు 2 ఏర్పాటు చేయాలని, సోలార్ రూఫ్ టాప్‌తో సొంత విద్యుత్ అవసరాలు తీర్చుకునేలా చూడాలన్నారు. మొత్తం 13 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించ తలపెట్టిన ఈ బస్ స్టేషన్ కనీసం లక్ష మంది నిత్యం రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మాణం చేయాలన్నారు. భవిష్యత్‌లో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే నడపనున్న నేపథ్యంలో ప్రతీ బస్సుకు చార్జింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. దీనికి సంబంధించి మొత్తం 5 మోడల్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. వాటిని మరింత అభివృద్ధి చేయాలన్నారు. దీనికోసం స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించాలన్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని బస్ స్టేషన్లు ఆధునీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచనలు చేశారు.

## హైదరాబాద్‌లో వర్షం.. రహదారులు జలమయం

**హైదరబాద్, సెప్టెంబర్ 14:** నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ముషీరాబాద్, రామ్‌నగర్, తార్నాక, ఎల్బీనగర్, కాచిగూడ, కుషాయిగూడ, కాప్రా, కీసర తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయ్యాయి. దీంతో వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## 'అలయ్ బలయ్' సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందజేసిన దత్తాత్రేయ

**హైదరబాద్, సెప్టెంబర్ 14 :** జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని ఆదివారం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిశారు. అక్టోబర్ 3న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే "అలయ్ బలయ్" కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డిని దత్తాత్రేయ ఆహ్వానించారు. ఈ మేరకు సీఎంకు ఆహ్వాన పత్రికను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయను సీఎం రేవంత్ శాలువా కప్పి సత్కరించారు. కాగా, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని బండారు దత్తాత్రేయ నిర్వహిస్తారు. రాజకీయాలకు అతీతంగా అలయ్ బలయ్ వేడుకలు ప్రతీ ఏడాది దసరా సమయంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు, అధికారులు, సెలబ్రిటీలు, ప్రముఖులు పాల్గొంటారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయాలకు అతీతంగా నాయకులను ఒకే వేదిక మీదకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో 2005లో అలయ్ బలయ్ కార్యక్రమాన్న ప్రారంభించిన విషయం విదితమే.

## హిందీని ఆ ఒక్క రంగానికే పరిమితం చేయొద్దు

**ఢిల్లీ, సెప్టెంబర్ 14 :** హిందీని కేవలం సంభాషణలకు, అధికారిక కార్యకలాపాలకు మాత్రమే పరిమితం చేయకూడదని, సైన్స్, టెక్నాలజీ, న్యాయం, పోలీసు యంత్రాంగం వంటి కీలక రంగాలకు కూడా దానిని మూలస్తంభంగా మార్చాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. హిందీ ఇతర భారతీయ భాషలకు పోటీ కాదని, వాటన్నిటికీ ఒక నేస్తం మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. హిందీ దివస్ సందర్భంగా ఆదివారం జరిగిన ఐదవ అఖిల భారత అధికార భాషా సమ్మేళనంలో అమిత్ షా ప్రసంగించారు. "అన్ని పనులు భారతీయ భాషల్లో జరిగినప్పుడు, ప్రజలతో మన బంధం దానంతట అదే బలపడుతుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక ప్రత్యేక పిలుపునిచ్చారు. తమ మాతృభాషలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని, ఆ లేఖలకు తాను కూడా వారి భాషలోనే సమాధానం ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో భారతీయ భాషలకు, సంస్కృతికి పునరుజ్జీవనం లభించిందని షా ప్రశంసించారు. ఐక్యరాజ్యసమితి, జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోదీ హిందీలో మాట్లాడి భారతీయ భాషల గౌరవాన్ని ఇనుమడింపజేశారని గుర్తుచేశారు. బానిసత్వపు చిహ్నాల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ప్రధాని మోదీ తీసుకున్న 'పంచ ప్రాణ్' (ఐదు ప్రతిజ్ఞలు)లో భాషలకు కూడా కీలక పాత్ర ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చెప్పిన మాటలను ఆయన ఉటంకించారు. 'స్వరాజ్, స్వధర్మం, స్వభాష' అనే మూడు అంశాలు దేశ ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్నాయని అన్నారు. పిల్లలకు వారి మాతృభాషలోనే విజ్ఞానాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. వేరే భాషలో నేర్చుకోవడం వల్ల పిల్లల అభ్యాస సామర్థ్యం 30 శాతం వరకు తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు. 'భారతీయ భాషా అనుభాగ్' ఏర్పాటుతో అధికార భాషా విభాగం ఇప్పుడు పూర్తిస్థాయి శాఖగా మారిందని ఆయన తెలిపారు. హిందీని కేవలం సంభాషణలకు, అధికారిక కార్యకలాపాలకు మాత్రమే పరిమితం చేయకూడదని, సైన్స్, టెక్నాలజీ, న్యాయం, పోలీసు యంత్రాంగం వంటి కీలక రంగాలకు కూడా దానిని మూలస్తంభంగా మార్చాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. హిందీ ఇతర భారతీయ భాషలకు పోటీ కాదని, వాటన్నిటికీ ఒక నేస్తం మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. హిందీ దివస్ సందర్భంగా ఆదివారం జరిగిన ఐదవ అఖిల భారత అధికార భాషా సమ్మేళనంలో అమిత్ షా ప్రసంగించారు. "అన్ని పనులు భారతీయ భాషల్లో జరిగినప్పుడు, ప్రజలతో మన బంధం దానంతట అదే బలపడుతుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక ప్రత్యేక పిలుపునిచ్చారు. తమ మాతృభాషలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని, ఆ లేఖలకు తాను కూడా వారి భాషలోనే సమాధానం ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో భారతీయ భాషలకు, సంస్కృతికి పునరుజ్జీవనం లభించిందని షా ప్రశంసించారు. ఐక్యరాజ్యసమితి, జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోదీ హిందీలో మాట్లాడి భారతీయ భాషల గౌరవాన్ని ఇనుమడింపజేశారని గుర్తుచేశారు. బానిసత్వపు చిహ్నాల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ప్రధాని మోదీ తీసుకున్న 'పంచ ప్రాణ్' (ఐదు ప్రతిజ్ఞలు)లో భాషలకు కూడా కీలక పాత్ర ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చెప్పిన మాటలను ఆయన ఉటంకించారు. 'స్వరాజ్, స్వధర్మం, స్వభాష' అనే మూడు అంశాలు దేశ ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్నాయని అన్నారు. పిల్లలకు వారి మాతృభాషలోనే విజ్ఞానాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. వేరే భాషలో నేర్చుకోవడం వల్ల పిల్లల అభ్యాస సామర్థ్యం 30 శాతం వరకు తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు.

## ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రమే నిర్వహిస్తోంది

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 14 :** హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రం నిర్వహిస్తోందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేశారు.. అప్పటి ప్రజల ఇబ్బందులు, పోరాటాలు తెలిపేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

*** ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర భాజపా నేతలు**

కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సికింద్రా బాద్ పరేడ్ మైదానంలో ఈనెల 17న ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్రకు చెందిన మంత్రులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను రాష్ట్ర భాజపా నేతలు పరిశీలించారు.

## నేటి నుంచి వృత్తి విద్యా కళాశాలల బంద్

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేటు వృత్తి విద్యా కళాశాలలు సోమవారం నుంచి బంద్ పాటించనున్నాయి. ఈ మేరకు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో సమాఖ్య ప్రతినిధులతో ప్రభుత్వం ఆదివారం రాత్రి చర్చించింది. అర్ధరాత్రి దాటాక 12.30 గంటల వరకు ఈ చర్చలు కొనసాగాయి. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు మరోమారు ఉప ముఖ్యమంత్రితో చర్చలు జరగనున్నాయి. అంతకుముందు ఆర్కిటెక్చర్ వర్సిటీ ఆడిటోరియంలో సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ సమ్మె చేపట్టినట్లు సమాఖ్య ఛైర్మన్ ఎన్. రమేశ్, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.రవికుమార్, కోశాధికారి కొల్లి కృష్ణారావు తెలిపారు. తమ డిమాండ్లు నెరవేర్చేవరకు ఇంజినీరింగ్, ఫార్మా, బీఈడీ తదితర వృత్తి విద్యా కళాశాలలు బంద్ పాటిస్తాయని నేతలు స్పష్టంచేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తమకు సహకరించాలని కోరారు. సమావేశంలో కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్‌కుమార్, నేతలు రాందాసు, నాగయ్య, పెద్దసంఖ్యలో కళాశాలల యజమానులు పాల్గొన్నారు. కాగా, పలు ఇంజినీరింగ్ కళాశాలలు సోమవారం నుంచి సెలవులు ప్రకటిస్తూ విద్యార్థులకు మెసేజ్‌లు పంపాయి. కొన్ని ఈ నెల 17 వరకు, మరికొన్ని వారం రోజులపాటు తరగతులు ఉండవని పేర్కొన్నాయి. కొన్ని మాత్రం ఆన్‌లైన్ తరగతులు ఉంటాయని తెలిపాయి. మూడు ప్రముఖ కళాశాలలు సహా మొత్తం నాలుగు ఇంజినీరింగ్ కళాశాలలు సెలవులు ప్రకటించలేదు.

**అర్ధరాత్రి దాకా చర్చలు సాగినా...**

కళాశాలల సమాఖ్య ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం రాత్రి చర్చలు జరిపింది. ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ రామకృష్ణారావు తదితరులు వారితో సమావేశమయ్యారు. రాత్రి 8.45 గంటలకు ప్రారంభమైన చర్చలు 12.30 గంటల వరకు కొనసాగాయి. "ప్రైవేటు కళాశాలల సమస్యలను అర్థం చేసుకున్నాం. సోమవారం ప్రభుత్వపరంగా ఒక నిర్ణయం తీసుకుంటాం. అప్పటివరకు సమ్మెను విరమించాలని కోరాం" అని భట్టి తెలిపారు. సోమవారం నాటి చర్చలో ప్రభుత్వం తెలిపే అంశాలను బట్టి తమ నిర్ణయం చెబుతామని కళాశాలల సమాఖ్య ప్రతినిధులు చెప్పినట్లు సమాచారం.

**యాజమాన్యాల డిమాండ్లు...**

ఇప్పటికే టోకెన్లు ఇచ్చిన రూ.1200 కోట్ల పెండింగ్ బిల్లులను దసరాలోపు చెల్లించాలి. నాలుగేళ్ల బకాయిలు డిసెంబరు 31లోపు చెల్లించాలి. బోధనా రుసుములను ఎప్పటికప్పుడు చెల్లించేందుకు ట్రస్ట్ బ్యాంకు ఏర్పాటుపై ఫీజిబిలిటీ నివేదికను అక్టోబరు 31లోపు విడుదల చేయాలి. ఈ విద్యాసంవత్సరం నుంచి కొత్త ఫీజులకు సంబంధించిన జీఓను, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను డిసెంబరు 31లోపు విడుదల చేయాలి.

## 'జూబ్లీహిల్స్'లో గెలిచి తీరాలి...

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని... కాంగ్రెస్ కచ్చితంగా గెలిచి తీరాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రులు, నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్‌ఛార్జులు, ఇతర నేతలతో సీఎం సమావేశమై ప్రచార వ్యూహంపై చర్చించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, వివిధ డివిజన్ల ఇన్‌ఛార్జులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు. పార్టీ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం... ప్రతి డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల ఛైర్మన్‌లను, నియోజకవర్గానికి ముగ్గురు మంత్రులు పొన్నం, తుమ్మల, వివేక్‌లను ఇన్‌ఛార్జులుగా నియమించామని సీఎం తెలిపారు. వీరంతా సమన్వయంతో... నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇన్‌ఛార్జులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో ఏమైనా లోపాలుంటే మార్పులు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

*** కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసాను వారికి కల్పించాలని మంత్రులకు చెప్పారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయంతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక విషయం అధిష్ఠానం చూసుకుంటుందని, ఈలోగా ప్రచారంపై అందరూ దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. 'పార్టీ విజయం కోసం పనిచేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉంది. మీ పనితీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటాను. గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

## వాహనాల వరద

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల వాహనాల సంఖ్య 1.77 కోట్లు దాటింది. ఇందులో ప్రతి మూడు వాహనాల్లో రెండు మోటారు సైకిళ్లు. కార్లు రెండో స్థానంలో ఉన్నాయి. ఆ తర్వాత మూడో స్థానంలో ట్రాక్టర్లు, ట్రైలర్లు.. నాలుగో స్థానంలో గూడ్సు వాహనాలు, ఐదో స్థానంలో ఆటోలున్నాయి. 2014లో ఉన్న 71.52 లక్షల వాహనాలతో పోలిస్తే ప్రస్తుతం 150 శాతం పెరిగాయి. 2025 మార్చి 31 వరకు రాష్ట్రంలో మొత్తం వాహనాలు 1.73 కోట్లు ఉండగా ఆగస్టు 31 నాటికి ఆ సంఖ్య కోటి 77 లక్షలు దాటింది. సుప్రీంకోర్టు నియమించిన రోడ్డు భద్రత కమిటీ ఇటీవల రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా వాహనాల లెక్కల్ని రాష్ట్ర రవాణా శాఖ వెల్లడించింది.

**ప్రతి నెలా కొత్తగా రోడ్డెక్కేవి 77,500**

ప్రతి సంవత్సరం సగటున 9.3 లక్షల కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయి. నెలకు సుమారు 77,500 వాహనాలు వస్తున్నాయి. సరకుల్ని రవాణా చేసే గూడ్సు బండ్ల సంఖ్య కూడా భారీగానే పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 6.56 లక్షల వాహనాలు ఉండగా సింహభాగం హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నాయి. మోటారు సైకిళ్లలో హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి తర్వాత కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు ఉన్నాయి.

## భారత్-పాక్ మ్యాచ్‌పై కేంద్రం క్లారిటీ.. బాయ్‌కాట్ చేసే ప్రసక్తే లేదు!

**ఢిల్లీ, సెప్టెంబర్ 14:** ఆసియా కప్ టోర్నీలో భాగంగా భారత్‌పాకిస్థాన్ జట్ల మధ్య మరికొద్దిసేపట్లో జరగనున్న మ్యాచ్‌ను బహిష్కరించాలంటూ తీవ్రస్థాయిలో డిమాండ్లు వెల్లువెత్తుతున్న వేళ, కేంద్ర ప్రభుత్వం ఈ వివాదంపై స్పష్టత ఇచ్చింది. మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ఉగ్రవాదాన్ని, క్రీడలను వేర్వేరుగా చూడాలని స్పష్టం చేసింది.ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో, పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలను తెంచుకోవాలనే వాదన ఊపందుకుంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో '#BoycottINDvsPAK' హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులు సైతం మ్యాచ్‌ను రద్దు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖత్తర్ ప్రభుత్వ వైఖరిని వెల్లడించారు. ఈ అంశంపై ఆయన మాట్లాడుతూ, "ఉగ్రదాడి, క్రికెట్ మ్యాచ్ అనేవి రెండు పూర్తిగా భిన్నమైన అంశాలు. రెండింటినీ ఒకే కోణంలో చూడకూడదు. ఆట అంటేనే భావోద్వేగాలతో కూడుకున్నది. క్రీడాకారులు ఎంతో కష్టపడి ఈ స్థాయికి వస్తారు. అలాంటి సమయంలో మ్యాచ్‌ను వ్యతిరేకించడం సరైన పద్ధతి కాదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ క్రీడల విధానాన్ని ప్రకటించాం" అని అన్నారు. తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని, అన్ని విషయాలను ఆలోచించాలని ఆయన సూచించారు. క్రీడలు, ఇతర అంశాలను కలపడం సరికాదని, ఇలాంటి సున్నితమైన విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలని మంత్రి వివరించారు. కాగా, అభిమానుల డిమాండ్లు, ప్రభుత్వ ప్రకటనల మధ్య ఈ హైవోల్టేజ్ మ్యాచ్ మరికొద్ది సేపట్లో ప్రారంభం కానుంది.






# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి

* చెడు అలవాట్లకు బానిసలు కావద్దు
* నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి
* ఘనంగా ఎస్.ఆర్ విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే

ప్రజా స్ఫూర్తి నల్లగొండ : విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని నల్లగొండ డిఎస్పి కొలను శివరాంరెడ్డి సూచించారు. నల్లగొండ పట్టణంలోని ఎన్ఆర్ఎస్ గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువుతో పోరాటం చేస్తేనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఇంటర్మీడియట్ దశ జీవితాలను మార్చివేస్తుందని ఆలోచనను గమనించి విద్యార్థులు కష్టపడాలని అన్నారు. ఈ దశలో వేసే అడుగు రేపు భవిష్యత్తుకు పునాది అవుతుందని సమాజానికి మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వివిధ విభాగాలలో ఉత్తమంగా రాణించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ వేడుకలో ఎస్ఆర్ జూనియర్ కళాశాల , పాఠశాల జోనల్ ఇంచార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ మనోజ్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపల్ రూప, డీన్ కిషోర్ పాల్గొన్నారు.

## పద్మావతి కాలనీ ఫేస్2 నూతన కార్యవర్గం ఎన్నిక



మేడిపల్లి ప్రజాస్ఫూర్తి: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మావతి కాలనీ ఫేస్ 2, నూతన కార్యవర్గం ఆదివారం ఉదయం కాలనీ సర్వ సభ్య సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుత కమిటీ కాల పరిమితి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన గౌరవ అధ్యక్షునిగా బెజడి బ్రహ్మం, అధ్యక్షునిగా బద్దం మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా బుర్ర అమర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కృష్టిపాటి సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా జి. విజయ్ సింగ్, సంయుక్త కార్యదర్శులుగా ఇంద్రగంటి వెంకటాచారి, చౌద వెంకటేశ్వర్లు, లీగల్ అడ్వైసర్ పెరుమాళ్ స్వామి, అడ్వైసర్ సుబ్బా రావు, కార్యవర్గ సభ్యులుగా కాస రాజు, నైనాకంటి లక్ష్మారెడ్డిలను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులను ఎన్నుకోవడానికి పాల్గొన్న కాలనీ వాసులకు, నూతన కమిటీ సభ్యులకు బెజడి బ్రహ్మం శుభాకాంక్షలు తెలిపారు.

## భూపాలపల్లి ప్రమాదం రక్షణ వైఫల్యమే : జి ఎల్ బి కే ఎస్

* సింగరేణి కార్మికులకు 40శాతం బోనస్, హైపవర్ వేతనాలు అమలు చేయాలి : సాదినేని వెంకటేశ్వరరావు



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం : భూపాలపల్లి కేటికె 6లో జరిగిన ప్రమాదంలో కార్మికుడు మొండయ్య గాయపడటం రక్షణ సూత్రాల వైఫల్యమేనని గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం (జి ఎల్ బి కే ఎస్) గౌరవ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. డీజీఎంఎస్ ద్వారా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, సింగరేణిలో రక్షణ సూత్రాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెం కేఓసి క్లబ్‌లో జరిగిన ఐఎఫ్టియు రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. కార్మిక బస్తీల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం, హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్య సౌకర్యాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. పర్మినెంట్ కార్మికులకు 40శాతం బోనస్, కాంట్రాక్టు కార్మికులకు 15శాతం బోనస్ చెల్లించాలని, అన్ని విభాగాల్లో హైపవర్ వేతనాలు అమలు చేయాలని, మెడికల్ బోర్డులో దరఖాస్తు చేసిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త గనులు ప్రారంభించకపోవడం వల్ల అనేక ప్రాంతాలు మనుగడ కోల్పోతున్నాయని కూడా ఆయన ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో జి ఎల్ బి కే ఎస్ జెనరల్ సెక్రటరీ జె. సీతారామయ్య, నాయకులు ఎ. వెంకన్న, డి. బ్రహ్మానందం, ఎండి. రాసుద్దీన్, గౌని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## నిచ్చెయ్ ఎన్రోల్మెంట్ ఎవరు చేయాలి.. ?

* ఆశాలపై వేధింపులు ఆపాలి
* సీఐటియు మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్



ప్రజాస్ఫూర్తి, కాప్ర : నిచ్చెయ్ ఎన్రోల్మెంట్ పనులు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఏఎన్ఎంలు చేస్తుంటే, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో మాత్రం ఆశాలపై వేయడం అన్యాయం అని జిల్లా సీఐటియు కోశాధికారి కె.ఉన్నికృష్ణన్ విమర్శించారు. ఆదివారం సీఐటియు మేడ్చల్ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల పై అధికారులు పెడుతున్న ఒత్తిడిని సీఐటియు ఖండిస్తుందని, ఇప్పటికే అడల్ట్ బీసీజీ సర్వే పూర్తి చేసి సంవత్సరం గడిచినా, వాగ్దానం చేసిన పారితోషికం ఆశాల ఖాతాల్లో జమ కాలేదని ఆయన గుర్తు చేశారు. అయినప్పటికీ ఇప్పుడు బీసీజీ టీకాల ఆన్లైన్ నమోదు చేయాలని అధికారుల వేధింపులు మొదలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. యువిన్, ఎన్సీడీ స్క్రీనింగ్, ఐహెచ్ఐపీ, ఈసంజీవని ఓపీ వంటి అన్ని ఆన్లైన్ పనులు ఇతర జిల్లాలలో ఏఎన్ఎంలు చేస్తుంటే, ఇక్కడ మాత్రం ఆశాలపై మోపడం అన్యాయమని పేర్కొన్నారు. చేయకపోతే తీసేస్తాం అంటూ అధికారులు బెదిరించడం దారుణమని అన్నారు. ఆశాలను చదువుకోని వారినీ తీసుకున్నప్పుడు వారి పరిస్థితి ఏంటో ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఫిక్స్డ్ వేతనం లేకుండా ఎన్ని రోజులు ఇలా చాకిరీ చేయిస్తారని ప్రశ్నించారు. ఆశాల పనులు ఆశాలతోనే చేయించాలిగాని, అదనపు బాధ్యతలు మోపరాదని, సమస్యలు పరిష్కరించకపోతే పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## నిలోఫర్, ఎంఎన్‌జే ఆసుపత్రుల వద్ద
# రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ అన్నదానం



ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్ : స్వచ్ఛంద సంస్థ 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ ఆదివారం లక్డీకపూల్‌లోని నిలోఫర్, ఎంఎన్‌జే ఆసుపత్రుల వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆసుపత్రులకు వచ్చే రోగులు, బంధువులు, పేదలకు ఉచితంగా భోజనం అందజేసింది. ప్రతి ఆదివారం ఆకలితో బాధపడుతున్న వందలాది పేదల పూట భోజనానికి తోడ్పడాలనే సంకల్పంతో సంస్థ నిరంతరంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని సంస్థ నిర్వాహకుడు పెద్ది శంకర్ తెలిపారు. "ప్రతి వారం మా సేవ కార్యక్రమాలు సమాజానికి చేరువవుతున్నాయి. ఆకలిని తీర్చడం మా ప్రధాన లక్ష్యమన్నారు. ఈ అన్నదానం కార్యక్రమంలో శివ చైతన్య, బి.టి. నాయుడు విజయభాస్కర్, నాగమోహన్, సతీష్ గౌడ్, చంద్రశేఖర్, డైసీ రిత్విక, చంద్ర, సైదులు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెంలో లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలని, తమపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ లంబాడీల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం "లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీ" ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి సూపర్ బజార్, బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. జిల్లా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, "లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే ఎస్టీ జాబితాలో చేర్చబడ్డారు. కోయ సోదరులు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదు. హైకోర్టు కూడా ఈ అంశంపై కేసు కొట్టివేసింది" అని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం కుట్రలు జరుగుతున్నాయని, అలాంటి వాటికి అన్నదమ్ములుగా కలసి తలొగ్గవద్దని పిలుపునిచ్చారు. తరచుగా తమపై దుష్ప్రచారం జరిగితే సహించబోమని హెచ్చరించారు. గిరిజనులకు కేటాయించే నిధులు పక్కదారి పట్టకుండా అభివృద్ధికి వినియోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ఖండిస్తూ, "లంబాడీలు అక్రమంగా వచ్చారని అవమానించడం దారుణం. రాహుల్ గాంధీ నమ్మే రాజ్యాంగం ఇక్కడా అమలవుతుందా లేదా?" అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు ఆదివాసీలతో, మరోవైపు లంబాడీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం సమస్య పరిష్కారం కాదని, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వెనకే కుట్ర ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో డాక్టర్ శంకర్ నాయక్, గుగులోత్ రాజేష్ నాయక్, భూక్యా సంజీవ్ నాయక్, బానోత్ రమేష్ నాయక్, లావుడియా ప్రసాద్ నాయక్, బానోత్ హుస్సేన్ నాయక్, వీరు నాయక్, లాల్సింగ్ నాయక్, రమేష్ రాథోడ్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, ఈరు నాయక్, భాస్కర్ నాయక్, బాబూలాల్ నాయక్, రాజ్ కుమార్ జాదవ్ తదితర రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి : సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రజా ఉద్యమాలకు చిరస్మరణీయ స్ఫూర్తి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణం న్యూ గొల్లగూడెంలో జరిగిన సదస్సులో మాట్లాడుతూ జమీందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన మహోన్నత ఉద్యమమే సాయుధ పోరాటమని చెప్పారు. ఈ పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ వంటి సంస్థల పాత్ర ఏమీ లేదని విమర్శించారు. విలీన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని, పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, అమరవీరుల స్మారక కేంద్రాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. సదస్సులో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా నాయకులు నేరెళ్ల రమేష్, కళ్యాణి, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 197980పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం రెక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు. పదో తరగతి పూర్తైన 45సంవత్సరాల తర్వాత కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నాడు పదో తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థి నేడు 60సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని, ఇస్తాంత వయసులో కుటుంబ సభ్యులతో కలిసి చిన్ననాటి మిత్రులు కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. తాము చదువుకున్న రోజులను జ్ఞాపకం చేసుకున్నారు. యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ జైపాల్ రెడ్డి, పి ముత్యం రెడ్డి, ఎస్ సురేందర్, సిహెచ్ భాస్కర్, సిహెచ్ గోవర్ధన్, కె బిక్షపతి, కె శ్రీనివాస్ రెడ్డి, స్వరూప, అనసూయ, భూపాల్ రెడ్డి, భగవంత్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సేవాపక్ష కార్యక్రమాలు విజయవంతం చేయాలి

**- కైరంకొండ అశోక్**




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండు వరకు నిర్వహించ తలపెట్టిన సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం బిజెపి మండల పార్టీ కార్యాలయంలో బీజెపి నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కైరంకొండ అశోక్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా అక్టోబర్ 2తేదీ వరకు సేవాపక్ష కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెల 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బిజెపి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం చౌటుప్పల్ మండలం సేవాపక్ష కార్యాశాలను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా తాటిపాముల శివకృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి ఊడుగు యాదయ్య గౌడ్ లు హాజరైన ఈ కార్యక్రమంలో సేవా పక్షం కార్యక్రమం కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, చినుకని మల్లేశం యాదవ్, పొత్తబతిని బాలరత్నం, పర్నె శ్రీనివాసరెడ్డి, పులిగిళ్ళ శ్రీనివాసాచారి, దిండు భాస్కర్ గౌడ్, పబ్బతి శేఖర్ గౌడ్, యాస అశోక్ రెడ్డి, అల్మాస్ పేట గౌతమ్, తోకల మహేందర్ రెడ్డి, మోరె నగేష్, బత్తుల మహేష్, దెండే అడవయ్యా, బోరంగడ్డ నరేందర్ రెడ్డి, మలిగె వెంకటేశం, మందుల బీరప్ప, గుర్రం రవీందర్, కంచర్ల వెంకట్ రెడ్డి, కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వ్యవస్థను కాపాడుకోవడానికి పోరాటాలే శరణ్యం

* సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్





కుత్బుల్లాపూర్ ప్రజాస్ఫూర్తి: అంగన్వాడి వ్యవస్థను కాపాడుకోవడానికి పోరాటాలే శరణ్యమని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. కుత్బుల్లాపూర్, ప్రాజెక్టు ఎనిమిది సెక్టార్ల నుంచి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ సమక్షంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షతన టీఎన్జీవో సంఘం నుండి 200మెంబెర్స్ అంగన్వాడీ టీచర్లు ఆయాలు సిఐటియు లో చేరారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్, ఎర్ర అశోక్, మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థలు నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు మాత్రమే శరణ్యమని పాలడుగు భాస్కర్ తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని తాకట్టు పెట్టి కార్మికుల పొట్టను కొడుతున్న పరిస్థితి కనబడుతున్నది, 29చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా చేసి కార్మికులకు హక్కులు లేకుండా ఈ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వ్యవస్థను రద్దు చేయడం కోసం కుట్రలు పన్నుతుందని తెలిపారు. పీఎం శ్రీవిద్య, నూతన విద్యా విధానం పేరుతో అంగన్వాడి సెంటర్లను మూసివేస్తుందని తెలిపారు. వీటికి వ్యతిరేకంగా అంగన్వాడీ ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.సిఐటియును నమ్ముకోని వచ్చిన అంగన్వాడీ. టీచర్లను ఆయాలను తమ రెండు కళ్ళు లాగ చూసుకుంటామని ఎవరికి ఏలాంటి ఆపద వచ్చిన ఏ లాంటి బెదిరింపులు నిర్బంధాలకు, గురి చేసిన,చూస్తూ ఊరుకోమని సిఐటియు రాష్ట్ర జిల్లా మండల నాయకత్వం ఎల్లప్పుడు అండగా ఉంటామనీ అంగన్వాడి టీచర్ల ఆయాల హక్కుల కోసం ఐసిడిఎస్ రక్షణ కోసం పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.

* కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు 8 సెక్టార్ల కన్వీనర్ గా శ్యామల

కమిటీ సభ్యులు గా అనసూయ, మతీన్, శ్యామల, అర్చన,గీత, మమత, అనంతలక్ష్మీ, లక్ష్మి,అరుంధతి, హర్షా, సురేఖ, రమణ, పరమేశ్వరి, సునీత,లలిత,లను అన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అంజయ్య,స్వాతి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## జర్పుల శ్రీను గారి పార్థివ దేహానికి ఏఎంసి చైర్మెన్ నివాళి

* ఎమ్మెల్యే కోరం కనకన్న ఆదేశానుసారం భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత..
* కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని నేతలు హామీ




ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామ పంచాయితి యల్లాపురం గ్రామానికి చెందిన జర్పుల శ్రీను బ్రేయిన్ స్రోక్ తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఆదివారం శ్రీను మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు పడిగ సంతోష్, బానోత్ రాంబాబు (మీనా),కుంజా వెంకటేశ్వర్లు,నెల్లూరి వెంకటేశ్వర్లు,నాగటి అజయ్, వర్రె మల్లయ్య, కుందన క్రిష్ణ, రామటెంకి నీరిక్షన్, పూనెం సురేష్, తదితరులున్నారు.

## ఖద్దర్, ఖాకీ.. రెండూ నాకు బాగానే ఉన్నాయి



రాష్ట్ర రాజకీయాలపై బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఓ మీడియా ఛానల్ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. ఖద్దర్, ఖాకీ.. రెండూ తనకు బాగానే ఉన్నాయని అన్నారు. కానీ నాకింకా రాజకీయ అవలక్షణాలు రాలేదని చెప్పారు. అంతేకాదు.. తాను ఇంకా పూర్తి రాజకీయ నేతగా పరివర్తన చెందలేదు అని కూడా అన్నారు. అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ తనది బహుజన వాదమే అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ద్వారా బహుజన రాజ్య స్థాపన కోసం కృషి చేస్తానని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ పుట్టింది. బీఆర్ఎస్‌కు, బహుజన నినాదానికి మూలం అణిచివేతే అని వెల్లడించారు. తాను బందీని కాదు.. విముక్తిడిని అయ్యానని అన్నారు. బీఆర్ఎస్‌లో తనకు కేసీఆర్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని తెలిపారు. బీఎస్పీలో కంటే తనకు బీఆర్ఎస్‌లోనే ఎక్కువ స్వేచ్ఛగా మాట్లాడగలుతున్నానని అన్నారు. నాపై ఎవరూ పెత్తనం చేయడం లేదు. నేను తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతీ మాటకు ఇంకా కట్టుబడే ఉన్నాను. బహుజన రాజ్యం రావాలంటే దళితుడే సీఎం కావాలని నేను ఏనాడూ అనలేదు. నేను ఏ పార్టీలో ఉన్నా కరెక్ట్ డైరెక్షన్‌లోనే ముందుకు వెళతా. చివరి శ్వాస వరకు బహుజనుల కోసమే పోరాటం చేస్తా' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పుకొచ్చారు.

## టీజీఐసెట్ 2025 ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల.. 16న సర్టిఫికెట్ వెరిఫికేషన్




టీజీఐసెట్ 2025 ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల అయింది. ఫైనల్ ఫేజ్ అడ్మిషన్స్ కౌన్సెలింగ్ కోసం ఈ నెల 15 న ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఐసెట్ 2025 అడ్మిషన్ల కన్వీనర్ దేవసేన (Devasena) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న ధృవపత్రాల పరిశీలన (సర్టిఫికెట్ వెరిఫికేషన్) ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి 17వ తేదీ వరకు ఆప్షన్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 20 న లేదా అంతకంటే ముందుగానే సీట్ల తాత్కాలిక కేటాయింపు ఉంటుందని వెల్లడించారు.




## విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయులు, అధికారులు బాగస్వాములు కావాలి

: కొండల్ రావు



మేడ్చల్ మల్కాజ్గిరి, ప్రజాస్ఫూర్తి: ఉపాధ్యాయులు, సంక్షేమ వసతి గృహాల అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వసతి గృహ సంక్షేమ అధికారి కొండల్ రావు అన్నారు. సూరారంలోని ప్రభుత్వ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ కళాశాల వసతి గృహంలో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించేశారు. షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ కమిషనర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో వార్డెన్ కొండల్ రావు మాట్లాడారు. విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పదన్నారు. విద్యార్థులు చదువు, విలువల పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని రకాల వసతులు ప్రభుత్వ సహకారంతో కల్పిస్తున్నామని వాటిని వినియోగించుకొని శ్రద్ధగా చదివి ప్రయోజకులు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ హాస్టల్ లో చదుకున్న విద్యార్థులు గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారని తెలియజేశారు. ఈ సమావేశానికి హాజరైనటువంటి తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న హాస్టల్ వసతి, సౌకర్యాలు బట్టి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. బయట ప్రవేట్ హాస్టల్లో ఉంటే ప్రతి నెలకి రూ. 5వేలు నుంచి రూ 6వేలు ఖర్చు చేయాల్సి వచ్చేది, అంత స్తోమత లేని తమ కు ఉచితంగా వసతి గృహం లో సౌకర్యాలు అన్ని కల్పిస్తున్నారు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తూ పేరెంట్స్ కమిటీ మెంబర్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అశోక్ మొట్ట రాజీనామా

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చర్ప కృష్ణ చేరిక



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం : సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చర్ప కృష్ణ, అశోక్ వర్గం ముఠా ధోరణులను వ్యతిరేకిస్తూ పార్టీ నుంచి బయటకు వచ్చి పెద్ద చంద్రన్న పార్టీలో చేరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయనను జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ మెడలో కండవు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ నిర్మాణాన్ని విస్మరించి లగ్జరీ జీవితానికి అలవాటు పడిన అశోక్ వర్గం విప్లవోద్యమాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడిందని విమర్శించారు. ఆ ముఠా ధోరణులను వ్యతిరేకిస్తూ చర్ప కృష్ణ పార్టీ పటిమతో పెద్ద చంద్రన్న ఆధ్వర్యంలో కొనసాగుతున్న పోరాటంలో చేరడం హర్షణీయమని అన్నారు. సమావేశంలో సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్, పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు వీరమల్ల ఉమ, మలుగూరి సుగుణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎనుగంటి భూషణం, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి జి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్‌ఉన్‌నబీ ర్యాలీలో న్యూసెన్స్..!

### బాధ్యులపై చర్యలు తీసుకోండి : రాజాసింగ్



హైదరాబాద్ నగరంలో ముస్లిం సోదరులు ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహించారు. ఇందుకు సంబంధించిన కమిటీ ఆధ్వర్యంలో ఒంటెలు, బైకులు, కార్లు, ఆటోలతో ముస్లింలు చార్మినార్ వద్దకు చేరుకున్నారు. మక్కా మసీదులో ప్రార్థనాల అనంతరం పాతబస్తీలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వందలాది ముస్లింలు, యువకులు పాల్గొన్నారు. దర్గాకు సంబంధించిన జెండాలు పట్టుకోని ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో విడుదల చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో మిలాద్ ఉన్ నబీ ర్యాలీని ఆదివారం నిర్వహించారని, కార్యక్రమం మంచిగా నిర్వహించాలని రాజాసింగ్ సూచించారు. కానీ బస్సులు ఆపడం, అద్దాలు పగలగొట్టడం, రోడ్డు జామ్ చేయడంపై ఎవరు మీకు అధికారం ఇచ్చారని ర్యాలీలో పాల్గొన్న వారిని ప్రశ్నించారు. గతంలో నేను తిరంగా ర్యాలీ చేస్తే నా నియోజకవర్గంలోనే పోలీసులు నా పైన 4 కేసులు పెట్టారని గుర్తుకుచేశారు. ఇప్పుడు ఎంతమంది పై కేసులు పెడతారో చూద్దాం అని అన్నారు. మిలాద్ ఉన్ □నబీ ర్యాలీలో ఎక్కడ చూసిన న్యూసెన్స్ చేస్తుంటే పోలీస్ వాళ్ళు పట్టించుకోరా..? రాజాసింగ్ ప్రశ్నించారు. ట్రాఫిక్ జామ్, బస్ అద్దాలు పగల కొడుతుంటే పోలీస్ వాళ్ళు పట్టించుకోరా..? అని ప్రశ్నించారు. వారు చేసే తమాషా పోలీసు అధికారులకు కనిపించడం లేదా..? అని నిలదీశారు. ఎవరైతే ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారో.. హిందులను ఎవరు టార్గెట్ చేశారో వాళ్ళని అరెస్ట్ చేయాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్ట్ సాంబ పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

: గుర్రం రాజేష్



ప్రజాస్ఫూర్తి ఇల్లందు: ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో వెన్న బోయిన సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని టి యు డబ్ల్యూ జె (టీజేఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. ఈనెల 11న కొనిజర్లలో వార్త సేకరిస్తున్న సాంబశివరావు పై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ ఆదివారం టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఇల్లందు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. పట్టణంలోని జెకె కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నినదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని పిఎసిఎస్ వద్ద యూరియా అందక ఇబ్బందులు పడుతున్న రైతుల పరిస్థితిని ఈనెల11న, అడిగి తెలుసుకుంటున్న సాంబశివరావును పోలీసులు అడ్డుకున్నారన్నారు. ఎటువంటి వివాదం లేనప్పటికీ టీ న్యూస్ బ్యూరో సాంబశివరావు, జిల్లా కెమెరామెన్ నాగరాజు, టెక్నికల్ బాధ్యునిపై కేసులు బనాయించడం దారుణం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం అందరికి తెలిసిందే అన్నారు. ఆ క్రమంలో కొనిజర్ల లో కూడా యూరియా అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాలను ప్రభుత్వానికి చేరవేసేందుకు బ్యూరో సాంబశివరావు ప్రయత్నం చేయడం నేరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని, తప్పులను ఎత్తిచూపుతూ వార్తలు ప్రసారం చేయడం సర్వసాధారణమే అన్నారు. అయినప్పటికీ ఆ విషయాలను మరిచిన పాలకులు జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయించడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా వారిపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘ నాయకులు రాజశేఖర్, సంతోష్, డానియల్, రాధాకృష్ణ, శేషు, నందు, వీరన్న, రవి, శివ, విజ్ఞాన్ తదితరులున్నారు.

## తిరుక్కోవళ్ళూరు రామయ్య దశ దిన కార్యంకు AMC చైర్మెన్ రాంబాబు హజరు



ప్రజాస్ఫూర్తి ఇల్లందు: గుండాల మండలం కు చెందిన ప్రముఖ వ్యాపారస్తులు,మార్కెట్ ట్రేడర్ తిరుక్కోవళ్ళూరు వెంకన్న, తండ్రి తిరుక్కోవళ్ళూరు రామయ్య, గత కొద్ధి రోజుల క్రితం మరణించగా ఈరోజు వారి దశ దిన కార్యంకు హజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు. వారి వెంట చెన్నూరి శ్రీను,వెంకటాద్రి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పాల విడుదల కోసం ప్రాణధార ఆదివారం అడవి బాట

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఇళ్లలో పట్టిన సర్పాలను చంపకుండా సురక్షితంగా అడవిలో విడిచిపెట్టడం ద్వారా ప్రజల ప్రాణాలతో పాటు సర్పాల ప్రాణాలను కూడా కాపాడుతున్నామని ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు జిమ్ సంతోష్ తెలిపారు. ఆదివారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో పట్టిన ఐదు సర్పాలను నిర్మానుష్య అడవిలో విడిచిపెట్టారు. వాటిలో నాలుగు విషపూరిత నాగుపాములు (నాజా నాజా), ఒక విషరహిత జర్రిపోతు (రాట్ స్నేక్) ఉన్నట్లు ఆయన తెలిపారు. తన 15 ఏళ్ల స్నేక్ రెస్క్యూ అనుభవంలో ఈ ఏడాదే ఎక్కువ సర్పాలను పట్టిన సందర్భమని చెప్పారు. “రైతుల నేస్తాలైన సర్పాలకు, ప్రజలకూ మేలు జరగడం మా ఉద్దేశం” అని సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, బబ్లూ పాల్గొన్నారు.

# మీ ఫోన్‌కీ ఇలాంటి మెసేజ్ వచ్చిందా? ఫేక్ లింక్‌లతో జాగ్రత్త!: కేంద్రం

సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజురోజుకీ మితిమీరిపోతున్నాయి. అమాయకులకు సైబర్ వల విసిరి వారి బ్యాంకు ఖాతాలను గుల్ల చేసేస్తున్న ఘటనలు నిత్యకృత్యంగా మారిపోయాయి. ఫోన్లకు నకిలీ సందేశాలతో పాటు ఫిషింగ్ లింక్‌లను పంపడం ద్వారా సైబర్ కేటుగాళ్లు సరికొత్త మోసాలకు తెగబడుతున్నారు. తాజాగా 'ఇండియా పోస్ట్' పేరిట ఫేక్ మెసేజ్‌లు పంపి దోపిడీకి ప్రయత్నిస్తుండటంపై కేంద్రం అప్రమత్తమైంది. పార్శిల్ వచ్చిందని ఆశచూపి.. అడ్రస్‌ను అప్‌డేట్ చేసుకోవాలంటూ పంపిస్తోన్న మోసపూరిత లింక్‌లపై క్లిక్ చేయొద్దని పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.



'మీ ప్యాకేజీ గోదాంకు చేరుకుంది. రెండుసార్లు మీకు డెలివరీ చేసేందుకు ప్రయత్నించినా అడ్రస్ సమాచారం అసంపూర్ణంగా ఉండటం వల్ల కుదరలేదు. ఈ కింద ఇచ్చిన లింక్‌పై క్లిక్ చేసి మీ వివరాలను 48గంటల్లోగా అప్‌డేట్ చేసుకోండి. లేదంటే మీ ప్యాకేజీ తిరిగి వెళ్లిపోతుంది. మీ అడ్రస్‌ని అప్‌డేట్ చేసిన 24గంటల్లోగా మీ ప్యాకేజీ రీడెలివరీ అవుతుంది'' అని 'ఇండియా పోస్ట్' పేర్కొన్నట్లుగా అమాయకులన్ని మోసం చేసే ప్రయత్నంతో సైబర్ నేరగాళ్లు నకిలీ సందేశాలను పంపుతున్నారని పీఐబీ తెలిపింది. అయితే, ఇది పూర్తిగా నకిలీ మెసేజ్ అని స్పష్టం చేసింది. వస్తువులను డెలివరీ చేసేందుకు ఇండియా పోస్టు ఇంటి అడ్రస్‌ను అప్‌డేట్ చేయాలని ఎప్పుడూ మెసేజ్‌లు పంపదని గుర్తుంచుకోవాలని ప్రజలకు సూచించింది. ఇలాంటి మోసపూరిత లింక్‌లపై క్లిక్ చేయొద్దని కోరింది.



ప్రతీకాత్మక చిత్రం

## 'డీఎన్‌ఏ' వజ్రాభరణాలు.. వినియోగదారులకు సరికొత్త అనుభూతి!

వజ్రాభరణాల విషయంలో వినియోగదారులకు సరికొత్త అనుభూతి కల్పించేందుకు భారత పరిశ్రమ సిద్ధమవుతోంది. మనుషుల డీఎన్‌ఏను పొందుపర్చిన కృత్రిమ వజ్రాలను మార్కెట్‌కు పరిచయం చేయనుంది. ఆభరణాల రంగంలో 30 ఏళ్లకుపైగా అనుభవం ఉన్న ప్రముఖ డిజైనర్ హేతల్ వకీల్ వాలియా ఇటీవల దిల్లీ ఆభరణాల ప్రదర్శనలో ఈ అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. వజ్రాల్లో వినియోగదారుల డీఎన్‌ఏను పొందుపర్చడం ద్వారా వాటికి ప్రత్యేకత చేకూరుతుందని, మరింత భావోద్వేగ, వ్యక్తిగత భావనను పెంపొందిస్తుందన్నారు. డీఎన్‌ఏ వజ్రాభరణాల ధర రెండు వేల డాలర్ల (రూ.1.76 లక్షలు) నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా. బ్యాంకాక్, సింగపూర్‌లలో పుట్టిన ఈ సాంకేతికత.. వజ్రాల పరిశ్రమలో మార్పులు తీసుకొస్తుందని, ఆభరణాలను భవిష్యత్తు తరాలకు గుర్తింపుగా, వారసత్వ చిహ్నంగా మారుస్తుందని వాలియా తెలిపారు.

# విద్యార్థుల కళ్లల్లో ఫెవిక్విక్.. ప్రిన్సిపాల్ సస్పెన్షన్

కందమాల్: ఒడిశాలోని కందమాల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ హాస్టల్ విద్యార్థి చేష్టలు తోటి విద్యార్థుల ప్రాణాలమీదకు తెచ్చాయి. హాస్టల్‌లో నిద్రిస్తున్న సమయంలో స్నేహితుల కళ్లల్లో ఓ విద్యార్థి ఫెవిక్విక్‌ను చల్లడం కలకలం రేపింది. దీంతో ఎనిమిది మంది విద్యార్థులు కంటిచూపు సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఫుల్బానీలోని సాలగూడ సేవాశ్రమ పాఠశాల హాస్టల్‌లో ఉండే విద్యార్థుల్లో ఓ ఎనిమిది మంది శుక్రవారం ఉదయం లేచేందుకు ప్రయత్నించగా వారి కళ్లు తెరచుకోవడం లేదని గుర్తించారు. విషయాన్ని గుర్తించిన సిబ్బంది బాధిత విద్యార్థులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఓ విద్యార్థి కళ్లు తెరవగా, మరో ఏడుగురు చికిత్సకు స్పందించలేదు. దీంతో వారిని ఫుల్బానీలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు విద్యార్థుల కళ్లు దెబ్బతిన్నట్లు గుర్తించారు. అయితే, సకాలంలో తీసుకురావడంతో తదుపరి తీవ్ర పరిణామాలకు దారితీయకుండా నివారించినట్లు చెప్పారు. ఓ విద్యార్థి పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉందన్నారు. ముందురోజు రాత్రి ఫెవిక్విక్ తెచ్చుకున్న ఓ విద్యార్థి ఈ చర్యలకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన అధికారులు స్కూల్ హెడ్‌మాస్టర్‌పై సస్పెన్షన్ వేటు వేశారు. హాస్టల్‌లో ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులు, సిబ్బంది పాత్రపైనా పూర్తిస్థాయి దర్యాప్తునకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.




# అస్సాంలో భూకంపం.. 5.8 తీవ్రతతో ప్రకంపనలు



అస్సాంలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతగా నమోదైంది. ఉదల్‌గిరి జిల్లాలోని ధెకియజులి ప్రాంతానికి 16 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. 5.కి.మీ లోతులో ఇది సంభవించిందని పేర్కొంది. భూకంప తీవ్రతకు పలు ఇళ్లు స్వల్పంగా ఊగినట్లు సమాచారం. అయితే, ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అస్సాం అధికారులు వెల్లడించారు. మేఘాలయ, మణిపుర్, త్రిపుర రాష్ట్రాల ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో పాటు బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, మయన్మార్, చైనాలోనూ భూప్రకంపనలు వచ్చినట్లు తెలిసింది. అస్సాంలోని ఇదే ప్రాంతంలో (సోనిత్‌పుర్‌లో) వారం క్రితం 3.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ప్రధాని మోదీ ప్రస్తుతం అస్సాం పర్యటనలోనే ఉన్న విషయం తెలిసిందే. అస్సాం మాజీ సీఎం, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ 'ఎక్స్'లో స్పందించారు. రాష్ట్రంలో భారీ భూకంపం సంభవించిందని.. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నానని, ఇదే సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. భూకంప తీవ్రత అధికంగా ఉందని పేర్కొంటూ సోషల్ మీడియాలో స్థానికులు పోస్టులు పెడుతున్నారు. కాంగ్రెస్ నేత భూపెన్ కుమార్ బోరా కూడా తన నివాసంలో ఓ పూలకుండీ కదిలిపోతున్న వీడియోను పోస్టు చేశారు. దీని తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు, స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు.

## 'మనోహర్ పారికర్ ఎవరు?' మరోసారి ఇరకాటంలో అజిత్ పవార్..!

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ మరోసారి ఇబ్బందికర పరిస్థితుల్లో చిక్కుకున్నారు. ఇటీవల ఓ మహిళా ఐపీఎస్ అధికారితో ఆయన వాగ్వాదానికి దిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా గోవా మాజీ సీఎం, దివంగత నేత మనోహర్ పారికర్ ఎవరంటూ ప్రశ్నించి.. ఇరకాటంలో పడ్డారు. పుణె పర్యటనలో భాగంగా ఈ పరిస్థితి ఎదురైంది. పుణెలోని కేశవ్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడిన అజిత్ పవార్.. వారి సమస్యల గురించి ఆరా తీశారు. ఈ క్రమంలోనే వారంతా ట్రాఫిక్ రద్దీ, ఇతర సమస్యలను లేవనెత్తారు. వీటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఓ మహిళ మనోహర్ పారికర్ ప్రస్తావన తీసుకొచ్చారు. ఆయన గోవాలో ఆకస్మిక తనిఖీలు చేపడుతూ.. సమస్యలను స్వయంగా పరిశీలించేవారని, తమ ప్రాంతంలోనూ ఇదే విధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతలోనే అజిత్ పవార్ జోక్యం చేసుకుని.. అసలు పారికర్ ఎవరు? అంటూ ప్రశ్నించడం గమనార్హం. గోవా మాజీ నేత అని ఆమె బదులిచ్చారు. ఈ వ్యవహారం కాస్త చర్చనీయాంశంగా మారింది. ఐఐటీ బాంబే నుంచి ఇంజినీరింగ్‌లో పట్టా పొందిన మనోహర్



పారికర్.. గోవాకు మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. నరేంద్ర మోదీ తొలి పర్యాయంలో మూడేళ్లపాటు రక్షణశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. నిరాడంబర శైలి, పాలనాపర నైపుణ్యాలతో పేరుపొందారు. గోవాలో స్కూటర్‌పై తిరుగుతూ సమస్యలను స్వయంగా తెలుసుకునేవారు. క్యాన్సర్‌తో బాధపడుతూ 2019లో మృతి చెందారు. గోవా మోపాలోని అంతర్జాతీయ విమానాశ్రయం, 'రక్షణశాఖ పరిధిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్'లకు ఆయన పేరు పెట్టారు.

### రాహుల్‌పై ఆరోపణలపై విమర్శలు కాదు..

# ఈసీ దర్యాప్తు చేయాలి: మాజీ సీఈసీ

దిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరును మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్. వై. ఖురేషీ వ్యతిరేకించారు. ఓట్ల చోరీ ఆరోపణలు చేస్తున్న రాహుల్‌పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడానికి బదులు..ఈసీ వాటిపై దర్యాప్తునకు ఆదేశించి ఉండాల్సిందని అన్నారు. ప్రతిపక్ష నేత స్థానంలో ఉన్న రాహుల్ లేవనెత్తిన ప్రశ్నలు, చేసిన ఆరోపణలపై క్షుణ్ణంగా దర్యాప్తు చేయాల్సిన బాధ్యత ఈసీకి ఉందని చెప్పారు. బిహార్‌లో ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ను నిర్వహించిన విధానాన్ని కూడా మాజీ ఎన్నికల కమిషనర్ తప్పుబట్టారు. సరైన విధంగా విధులు నిర్వహించకపోవడం వల్ల ఎన్నికల కమిషన్‌పై విమర్శలు వస్తుంటే మాజీ కమిషనర్‌గానే కాకుండా భారత పౌరుడిగానూ తాను తీవ్ర వేదనకు గురవుతానని ఖురేషీ అన్నారు. ఎన్నికల విషయంలో ఏం చేస్తున్నాం, ఎలా చేస్తున్నాం అనే విషయాలను ఈసీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. మన నిర్ణయాలను ప్రభావితం చేసే అన్ని శక్తులు, ఒత్తిళ్లను ఎదుర్కొనే విధంగా అధికారులు ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ ప్రజల, ప్రతిపక్షాల విశ్వాసాన్ని గెలుచుకునేలా ఉండాలని ఆయన అన్నారు. ప్రతిపక్షాలతో మాట్లాడితేనే చాలా సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. తాను ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో కూడా ప్రతిపక్షాలు తనను కలవడానికి వస్తే తప్పకుండా వారి వాదనలు వినేవాడినని చెప్పారు. ఎన్నికల సమయంలో తీసుకువస్తున్న కొత్త ఓటర్ల జాబితాలో కూడా ఎటువంటి తప్పులు లేవని మీరు అఫిడవిట్ ఇవ్వగలరా అని ఎన్నికల కమిషన్‌ను ఖురేషీ ప్రశ్నించారు. ఒకవేళ అందులో తప్పులు ఉన్నాయని తేలితే ఎన్నికల అధికారులు



సైతం శిక్ష అనుభవించాల్సి వస్తుందని..దానికి మీరు సిద్ధమేనా అని ఎన్నికల అధికారులను ప్రశ్నించారు. ఖురేషీ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ స్పందిస్తూ.. రాజకీయ పార్టీలతో తాము క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నామని.. ఇంత నిర్మాణాత్మక పద్ధతిలో మరెక్కడా సమావేశాలు జరగవని పేర్కొంది.




## టేకాఫ్ అవుతుండగా ఇండిగో విమానంలో సాంకేతిక లోపం..

లఖ్‌నవూ నుంచి దిల్లీ వెళ్తున్న ఇండిగో విమానంలో టేకాఫ్ అవుతుండగా సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో వెంటనే స్పందించిన పైలట్ చివరి నిమిషంలో టేకాఫ్‌ను నిలిపివేసి.. విమానాన్ని సురక్షితంగా రన్‌వేపైకి తీసుకొచ్చారు. ఆ సమయంలో విమానంలో సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్ సహా 151మంది ప్రయాణికులు ఉన్నట్లు విమానాశ్రయ అధికారులు తెలిపారు. అనంతరం ప్రయాణికులను వేరే విమానంలో దిల్లీకి తరలించడానికి ఏర్పాట్లు చేశారు. ఇటీవల ఇలాగే తిరువనంతపురం నుంచి దిల్లీకి వెళ్తున్న విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో అత్యవసర పరిస్థితుల్లో చెన్నై విమానాశ్రయంలో దిగింది. ఆ సమయంలో విమానంలోని 150 మంది ప్రయాణికుల్లో పార్లమెంటు సభ్యులు కేసీ వేణుగోపాల్, కొడికున్నిల్ సురేష్, ఆదూర్ ప్రకాశ్, కె.రాధాకృష్ణన్ తదితరులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# ఆందోళనలకు తలొగ్గేది లేదు: బ్రిటన్ ప్రధాని

వలసలకు వ్యతిరేకంగా బ్రిటన్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించిన విషయం తెలిసిందే. 'యునైట్ ది కింగ్‌డమ్' పేరిట లండన్ వీధుల్లో నిర్వహించిన ప్రదర్శనలో లక్షమందికిపైగా ఆందోళనకారులు పాల్గొన్నారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా.. వాటర్ బాటిళ్లు, వస్తువులతో దాడులు చేశారు. ఈ పరిణామాలను బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తీవ్రంగా ఖండించారు. ఆందోళనలకు తలొగ్గే ప్రసక్తే లేదన్నారు. జాతీయ జెండా ముసుగులో హింసకు పాల్పడుతున్న అతివాదులకు బ్రిటన్ ఎప్పటికీ లొంగిపోదని ప్రకటించారు. ''ప్రజలకు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉంది. అయినప్పటికీ.. రంగు, నేపథ్యం ఆధారంగా పౌరులను లక్ష్యంగా చేసుకోవడాన్ని సహించబోం. అధికారులపై దాడి చేయడం ద్వారా ఆందోళనకారులు చట్టాన్ని తమ చేతుల్లోకి



తీసుకోలేరు. సహనం, వైవిధ్యం, గౌరవమనే పునాదులపై బ్రిటన్ నిర్మితమైంది. జాతీయ జెండా దేశంలో వైవిధ్యతను సూచిస్తుంది. హింస, భయం, విభజనకు చిహ్నంగా ఉపయోగించేందుకు దానిని ఎప్పటికీ అప్పగించబోం'' అని ఓ వార్తాసంస్థతో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. టామీ రాబిన్సన్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీ యూకే చరిత్రలోనే అతి పెద్దదని పోలీసులు తెలిపారు. దీనికి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సైతం మద్దతు తెలిపారు. దేశం విధ్వంసపు అంచున ఉందని, పాలనాపరమైన మార్పునకు పిలుపునిచ్చారు. అదే సమయంలో జాత్యాహంకారానికి వ్యతిరేకంగా మరో వర్గం 'స్టాండ్ అప్ టు రేసిజమ్' పేరిట నిరసన ర్యాలీ చేపట్టింది. ఇందులో వేలమంది పాల్గొన్నారు. ఈ రెండు గ్రూపుల మధ్య ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు భారీగా పోలీసులు మోహరించారు.

# జూబ్లీహిల్స్ మనం గెలవాలి.. గెలిచి తీరాలి: నేతలకు CM రేవంత్ దిశానిర్దేశం

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో స్థానిక నాయకులు, ఇన్ ఛార్జ్‌లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు ప్రజా ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రచార ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. గెలుపే లక్ష్యంగా గల్లీ కార్యకర్త నుండి రాష్ట్ర నాయకత్వం వరకు పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచించారు. అభ్యర్థి ఎంపికను అధిష్టానం చూసుకుంటుందని.. అందరూ గెలుపు కోసం పనిచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## ఈవెంట్స్ ఇండస్ట్రీతో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం సిద్ధం: మంత్రి జూపల్లి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో ఈవెంట్స్ ఇండస్ట్రీ కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని అక్షయ్ కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈవెంట్స్ ఇండస్ట్రీతో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఈవెంట్స్ ఇండస్ట్రీ ద్వారా విదేశాలకు వెళ్లకుండానే తెలంగాణను డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు అద్భుతమైన కేంద్రంగా మార్చవచ్చని మంత్రి చెప్పారు. రాజస్థాన్‌తో పోలిస్తే తెలంగాణలో గొప్ప చారిత్రక కట్టడాలు, సంస్కృతి, పురాతన ప్యాలెస్‌లు ఉన్నాయని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో రూ.కోట్లు ఖర్చు చేసే బదులు మన రాష్ట్రంలోనే ఆ వేడుకలు నిర్వహించుకోవడం ద్వారా పర్యాటక రంగానికి ఊతం ఇవ్వొచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు. వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ సదస్సులో తెలంగాణ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ అధ్యక్షులు బలరాం బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా తనిఖీలు.. భారీగా పట్టుబడ్డ గంజాయి

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్ కేంద్రాలు, ముఠాలపై ఈగల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్, పోలీసు బలగాలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. రైళ్లు, పారిశ్రామిక వాడల్లో చేపట్టిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో 91 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రైళ్లలో గంజాయి సరఫరా చేస్తోన్న నలుగురిని, రైలులో గంజాయి తరలిస్తున్న మరో ముగ్గురిని అరెస్టు చేసి, వారి నుంచి 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వరంగల్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు చేయగా.. 32 కిలోల



గంజాయి పట్టుబడింది. ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వరంగల్‌లో మరోచోట 214 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని, సరఫరాదారుడిని అదుపులోకి తీసుకున్నారు. ములుగు జిల్లా వాజేడులో 30 కిలోల గంజాయి పట్టుబడగా.. ఇద్దరిని అరెస్టు చేశారు. సంగారెడ్డిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో అల్ప్రాజోలం తయారీ యూనిట్ గుట్టురట్టయింది. 270 గ్రాముల అల్ప్రాజోలం, 7.89కిలోల నోర్డాజీపమ్, రూ.16.31లక్షలు విలువైన డ్రగ్స్, పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.

## అల్ప్రాజోలం తయారీ.. బోయిన్‌పల్లిలోని మేధా పాఠశాల సీజ్

హైదరాబాద్: అల్ప్రాజోలం తయారీ కేసులో సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని మేధా పాఠశాలను అధికారులు సీజ్ చేశారు. నిన్న మేధా స్కూల్‌లో మత్తు పదార్థాల తయారీని ఈగల్ బృందం పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో మేధా పాఠశాలకు ఉన్న అనుమతులను విద్యాశాఖ రద్దు చేసింది. ఆ పాఠశాలలోని విద్యార్థులను ఇతర స్కూళ్లలో చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.




**ఏం జరిగిందంటే?**

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మలేల జయప్రకాశ్‌గౌడ్(39) హైదరాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి సాయికాలనీలో నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతంలో మేధా పేరుతో పాఠశాల నిర్వహిస్తున్నాడు. డబ్బు సంపాదించాలనే ఆశతో అల్ప్రాజోలం తయారీ దందాకు తెరలేపాడు. తయారీ ఫార్ములాను గురువారెడ్డి అనే వ్యక్తి ఇచ్చాడు. స్కూలు రెండో అంతస్తులోని రెండు గదుల్లో పరికరాల సాయంతో తయారుచేసి, మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలంలోని వివిధ ప్రాంతాల్లోని కల్లు దుకాణాలకు సరఫరా చేస్తున్నాడు. ఈ సమాచారం అందుకున్న ఈగల్ బృందం శనివారం ఆకస్మిక తనిఖీలు చేసింది. జయప్రకాశ్‌గౌడ్, అతడికి సహకరిస్తున్న బోయిన్‌పల్లికి చెందిన పెంటమోల్ ఉదయ్ సాయి(23), గౌటె మురళి(23)లను అదుపులోకి తీసుకుంది.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం.. 200 రోజులైనా ప్రభుత్వాలు స్పందించట్లేదు: కేటీఆర్

హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి 200 రోజులైనా ప్రభుత్వాలు స్పందించట్లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (KTR) విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆరుగురి మృతదేహాలు ఇప్పటికీ వెలికితీయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ఎలాంటి పరిహారం అందించలేదని ఆరోపించారు. ''కాళేశ్వరంలోని సమస్యలకు ఎన్‌డీఎస్‌ఏ బృందాన్ని పంపించిన కేంద్రం.. ఇప్పుడు ఎందుకు పంపట్లేదు. ఎస్ఎల్‌బీసీ ఘటనపై దర్యాప్తు కోసం ఒక్క బృందాన్ని కూడా ఎందుకు పంపలేదు? తెలంగాణలో కాంగ్రెస్‌ను భాజపా కాపాడుతోంది. భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఆరు కుటుంబాలకు న్యాయం చేస్తాం. ఎస్ఎల్‌బీసీ



టన్నెల్ వద్ద ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తాం'' అని కేటీఆర్ పేర్కొన్నారు.



## 'మీ వల్లే మా భూములకు పరిహారం'.. కవితకు రైతుల లేఖ

'అక్కా.. మీ వల్లనే మా భూముల పరిహారం రూ.20 లక్షలకు పెరిగింది' అంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కొడంగల్‌నారాయణపేట ఎత్తిపోతల నిర్వాసిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సంతకాలతో కూడిన లేఖను కవితకు పంపించారు. జూలై 31న నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామాన్ని కవిత సందర్శించారు. నిర్వాసిత రైతులకు ఎకరానికి రూ.14 లక్షలకు బదులుగా రూ.20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పరిహారం పెంచే వరకు రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కానుకుర్తి రైతులను పోలీసులు నిర్బంధంలో పెట్టి బలవంతంగా భూములు లాక్కునే ప్రభుత్వ ప్రయత్నాలను సైతం బయటపెట్టారు. అయితే.. కవిత ఒత్తిడి, రైతుల పోరాటానికి దిగివచ్చిన ప్రభుత్వం నిర్వాసిత రైతులకు ఒక్కో ఎకరాకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని హామీనిచ్చింది. ప్రభుత్వ నిర్ణయంతో కవితకు నిర్వాసిత రైతులు లేఖ రాశారు.

## స్వదేశీ వస్తువుల అమ్మకాన్ని ప్రోత్సహించండి...

బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బసవ సేవ సదన్ లో జీఎస్టీ పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను అంత్యోదయం వైపు తీసుకెళ్తున్నారు అన్నారు. భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన ఈ 11 సంవత్సరాల్లో 25 కోట్ల ప్రజలను దారిద్రరేఖకు దిగువగా ఉన్న వారిని దారిద్రరేఖ పైకి తీసుకువచ్చారని, ఇదే అంత్యోదయానికి మేం చేసిన పరిష్కారమన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ స్లాబుల తగ్గింపు పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తుందని, దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు 3 వేల నుంచి 4వేల వరకు లాభం చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 8 ఏళ్ల పాపాన్ని మోడీ కడుక్కున్నారన్నారు. భారతదేశ మౌనమే



ప్రపంచ దేశాలకు సమాధానం చెబుతుందని అంటూ ట్రంప్ ను ఎదిరించి నరేంద్ర మోడీ దేశాన్ని కాపాడుకుంటానని నరేంద్ర మోడీ వేసిన అడుగులే స్వదేశీ వైపు వేసే అడుగులని అన్నారు. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు తమ దుకాణాల్లో స్వదేశీ వస్తువులను అమ్మబడును అనే బోర్డును పెట్టాలని కోరారు. విదేశీ వస్తువులను వాడడం వల్ల మనదేశంలోని కులవృత్తులన్నీ కూడా కనుమరుగై పోతున్నాయని అన్నారు. ఒక ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే పేదవారికి జీఎస్టీ తగ్గించడం వల్ల 15 వేల వరకు ఆదావుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ సంగమేశ్వర్,నాయకులు జగన్,నెమలికొండ వేణుమాధవ్,తోట చంద్ర శేఖర్, జిల్లా,పట్టణ,మండల పార్టీ నాయకులు, వ్యాపారస్తులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## 17 నుంచి పోషణ మాసం.. మంత్రి సీతక్క కీలక ఆదేశాలు

మహిళలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై దృష్టి సారిస్తూ ప్రభుత్వం పోషణమాసం నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోషణ మాసం మహోత్సవాన్ని నిర్వహించనున్నట్టు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తెలిపారు. చిన్నారులు, మహిళల ఆరోగ్యం, పోషకాహారాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మహోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తోంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేలా అంగన్వాడీ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికీ పోషణ సందేశం చేరవేసేలా కార్యచరణ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులకు లేఖలు పంపారు. పోషణ మాసం మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వారు చురుకుగా పాల్గొనాలని, తమ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పించాలని



కోరారు. కుటుంబ ఆరోగ్యానికి పోషకాహారం మొదటి అడుగు అయిన నేపథ్యంలో, ప్రతి ఇంటిలో పోషణపై చైతన్యం కల్పించడమే ఈ మాసం ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.

**చైతన్యం కల్పించేలా కార్యక్రమాలు:**

ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి ఐసీడీఎస్ ప్రాజెక్టుకు రూ.30,000, ప్రతి జిల్లాకు రూ.50,000 నిధులను విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నిధులను ఉపయోగించి గ్రామస్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోషణపై చైతన్య కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు, ఆరోగ్యపరీక్షల క్యాంపులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పోషణ మాసం సందర్భంగా చిన్నారులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యతో పాటు, శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించేందుకు, అలాగే చక్కెర, ఉప్పు, నూనె వాడకంపై ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో సక్రమమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తల సహకారంతో ప్రతి ఇంటికీ పోషణ సందేశం తీసుకెళుతామన్నారు.

## వేల కోట్ల నష్టాల్లో ఫ్లిప్‌కార్ట్..!




**న్యూఢిల్లీ:** వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మార్చి 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.5,189 కోట్ల విస్తృత ఏకీకృత నష్టాన్ని చవిచూసింది. బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ టోఫ్లర్ పంచుకున్న డేటా ప్రకారం.. కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో రూ.4,248.3 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. ఫ్లిప్‌కార్ట్ కార్యకలాపాల ద్వారా ఏకీకృత ఆదాయం 17.3 శాతం పెరిగి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ. 82,787.3 కోట్లకు చేరుకుంది, ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.70,541.9 కోట్లుగా ఉంది. అయితే కంపెనీ ఖర్చులు కూడా దాదాపు అదే వేగంతో పెరిగాయి. ఈ సంవత్సరంలో మొత్తం ఖర్చులు 17.4 శాతం పెరిగి రూ.88,121.4 కోట్లకు చేరుకున్నాయి.

స్టాక్-ఇన్-ట్రేడ్ కొనుగోలు అతిపెద్ద వ్యయ డ్రైవర్, ఇది 25లో రూ.87,737.8 కోట్లకు పెరిగింది, ఇది అంతకు ముందు సంవత్సరం రూ.74,271.2 కోట్లుగా ఉంది. దాని ఆర్థిక వివరాల ప్రకారం.. ఆర్థిక ఖర్చులు కూడా దాదాపు 57 శాతం పెరిగి రూ.454 కోట్లకు చేరుకున్నాయి. ఈ-కామర్స్ మార్కెట్ ప్లేస్‌ను నిర్వహిస్తున్న ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ సంవత్సరంలో తన నష్టాలను తగ్గించుకోగలిగింది.

2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.1,494.2 కోట్ల నికర నష్టాన్ని నివేదించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2,358.7 కోట్ల నష్టం కంటే తక్కువ. స్వతంత్ర ప్రాతిపదికన దాని నష్టాలు రూ.1,568.6 కోట్లుగా ఉన్నాయి, ఇది గత సంవత్సరం రూ.2,296.2 కోట్లుగా ఉంది. ఆర్థిక డేటా ప్రకారం.. ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ఆర్థిక సంవత్సరం 2025లో రూ.20,746 కోట్ల ఆదాయాన్ని నివేదించింది, ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.18,187.7 కోట్ల నుండి 14 శాతం పెరుగుదలను నమోదు చేసింది. మొత్తం ఖర్చులు రూ.22,315 కోట్లుగా నివేదించింది. ఏకీకృత ప్రాతిపదికన, కంపెనీ ఆదాయాలు రూ.20,807.4 కోట్లకు పెరిగాయి. ఇది గత సంవత్సరం రూ.18,241.6 కోట్లుగా ఉంది.

## వాహనదారులకు ఇది కదా కావాల్సింది..



**న్యూఢిల్లీ:** 2030 నాటికి మారుతి అనేక ఎస్‌యూవీలను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వీటిలో 5 కార్లు రానున్నాయి. ఒకప్పుడు మారుతి వద్ద తగినంత ఎస్‌యూవీలు అమ్మకానికి లేవు. దీని కారణంగా ఈ విభాగంలో తక్కువ అమ్మకాలపై వస్తున్న విమర్శలను మార్చడానికి కంపెనీ ఇప్పుడు మరిన్ని ఎస్‌యూవీలను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది.

**మారుతి విక్టోరియస్:**

మారుతి ఇటీవలే తన కొత్త కారు విక్టోరియస్‌ను ఆవిష్కరించింది. ఇది గ్రాండ్ విటారా కంటే దిగువన ఉంది. ఇది అరీనా డీలర్‌షిప్‌ల ద్వారా అమ్మకానికి వస్తుందని భావిస్తున్నారు. దీని ధర రూ. 10-18 లక్షల మధ్య ఉంటుంది. ఇది అనేక సాంకేతిక లక్షణాలతో వస్తుంది. ఎంపికలలో లెవల్ 2, పవర్డ్ టెయిల్‌గేట్, ఎస్‌యూవీ, డ్యూయల్-పేన్ సన్‌రూఫ్ ఉన్నాయి.

**మారుతి ఇ-విటారా:**

మారుతి తన తొలి ఎలక్ట్రిక్ కారును విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ కారు కొన్ని నెలల్లో లాంచ్ కానుంది. మారుతి ఈ కారును హార్ట్‌స్టోన్ ప్లాట్‌ఫామ్‌పై నిర్మిస్తోంది. ఈ కారు రెండు రకాల బ్యాటరీ ప్యాక్‌లతో ఫాస్ట్ ఛార్జింగ్ టెక్నాలజీకి మద్దతు ఇచ్చేలా రూపొందించింది. ఈ కారు పూర్తిగా ఛార్జ్ చేస్తే 500 కి.మీ వరకు ప్రయాణించగలదని భావిస్తున్నారు. ఈ కారును నెక్సా డీలర్‌షిప్‌ల ద్వారా విక్రయిస్తున్నారు.

**3. 7 సీట్ల గ్రాండ్ విటారా:**

మారుతి తన గ్రాండ్ విటారా కారులో 3 వరుసల సీట్లతో కూడిన 7-సీటర్ కారును పరిచయం చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ కారును మార్కెట్లో టాటా సఫారీ, మహీంద్రా ఎస్‌యూవీ 700 లకు పోటీగా విక్రయిస్తున్నారు. ఈ కారుకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని ఆశించవచ్చు. ఈ కారు కుటుంబంతో ప్రయాణించడానికి అనువైన కారు కాబట్టి, చాలా మంది ఈ కారును కొనుగోలు చేస్తున్నారు. ఈ కారుకు ఖచ్చితంగా భారీ స్పందన వస్తుందని ఆశించవచ్చు.

**మారుతి మైక్రో ఎస్‌యూవీ:**

టాటా పంచ్, హ్యుందాయ్ ఎక్స్‌టర్‌లకు పోటీగా మారుతి మైక్రో ఎస్‌యూవీ విభాగంలో కొత్త కారును విడుదల చేయాలని యోచిస్తోంది. దీని ప్రకారం, ఈ కారు 2026 లేదా 2027 ప్రారంభంలో లాంచ్ అవుతుందని తెలుస్తోంది. ప్రస్తుతం అమ్ముడవుతున్న ఎస్‌యూవీల కంటే ఈ కారు తక్కువ ధరకు అమ్ముడయ్యే అవకాశం ఉంది. అధిక మైలేజ్ కోసం మారుతి అభివృద్ధి చేస్తున్న హైబ్రిడ్ టెక్నాలజీతో ఈ కారు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలుస్తోంది. బలమైన హైబ్రిడ్‌లో ఈ కారు లీటరు పెట్రోల్‌కు 40 కి.మీ మైలేజీని ఇస్తుందని తెలుస్తోంది.

## స్థిరంగా బంగారం ధరలు..



**న్యూఢిల్లీ:** బంగారం కొనాలనుకునే వారికి షాక్. బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 14న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 11, 170కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 01, 900కి చేరింది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 11, 300కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 02, 050కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 11, 170కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 01, 900కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే స్థిరంగా ఉన్నాయి.

# టీమిండియా సూపర్ విక్టరీ

## ఆసియా కప్‌లో పాక్ ఢమాల్..

**ఆసియా కప్ 2025లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం**

**తొలుత పాకిస్థాన్ స్కోరు 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు**

**అద్భుతంగా రాణించిన భారత స్పిన్నర్లు కుల్దీప్, అక్షర్**

**25 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించిన భారత్**

**కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్**







**దుబాయ్:** ఆసియా కప్ 2025లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం చెలాయించి 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. భారత బౌలర్ల ధాటికి పాకిస్థాన్ బ్యాటర్లు చేతులెత్తేయగా, 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా సునాయాసంగా ఛేదించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. సూర్య చివర్లో సిక్స్ కొట్టి మ్యాచ్‌ను ముగించడం హైలైట్ గా నిలిచింది.

దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ కెప్టెన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే, వారి నిర్ణయం బెడిసికొట్టింది. ఆరంభం నుంచే భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పాక్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (3/18), అక్షర్ పటేల్ (2/18) తమ మాయాజాలంతో పాక్ మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశారు. వీరితో పాటు జస్‌ప్రీత్ బుమ్రా కూడా రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. ఒక దశలో పాకిస్థాన్ 100 పరుగులు చేయడం కూడా కష్టమే అనిపించింది. చివర్లో షాహీన్ అఫ్రిది కేవలం 16 బంతుల్లో 4 సిక్సర్లతో 33 పరుగులు చేయడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది.

అనంతరం 128 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. అభిషేక్ శర్మ కేవలం 13 బంతుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 31 పరుగులు చేసి పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినప్పటికీ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (47 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. తిలక్ వర్మ (31) అతనికి చక్కటి సహకారం అందించాడు. చివరకు భారత్ 15.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసి, మరో 25 బంతులు మిగిలి ఉండగానే సునాయాస విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో టోర్నీలో టీమిండియా ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది.

## చైనా గోడను దాటలేక.. రన్నరప్‌గా లక్ష్యసేన్, సాత్విక్ జోడీ



**హాంకాంగ్:** హాంకాంగ్ ఓపెన్‌లో భారత స్టార్లు టైటిల్ వేటలో తడబడ్డారు. లీగ్ ఆసాంతం దుమ్మురేపిన లక్ష్య సేన్ ఫైనల్లో మాత్రం తేలిపోయాడు. వరుస సెట్లలో జోరు చూపించిన లీ షీ ఫెంగ్(చైనా) చేతిలో సేన్ కంగుతిన్నాడు. దాంతో.. మూడేళ్ల తర్వాత 500 సూపర్ టోర్నీ ఫైనల్ చేరిన అతడు రన్నరప్‌తో సరిపెట్టుకున్నాడు. మరోవైపు.. పురుషుల డబుల్స్‌లోనూ సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టికి చుక్కెదురైంది. ఈ స్టార్ ద్వయం ఫైనల్లో ఓటమి పాలైంది.

సెమీఫైనల్లో ఆరో ర్యాంకర్‌కు షాకిచ్చిన లక్ష్య సేన్ ఫైనల్లో టాప్ గేర్‌లో ఆడలేకపోయాడు. ఆరంభంలో దూకుడు కనబరిచి సుదీర్ఘ ర్యాలీలతో లీ షీ ఫెంగ్‌ను తిప్పలు పెట్టిన సేన్ 9 పాయింట్లు సాధించాడు. అయితే.. ఆ తర్వాత అతడు అదే ఊపు కొనసాగించలేకపోయాడు. దాంతో.. పుంజుకున్న చైనా షట్లర్ వరుసగా స్మాష్‌లతో భారత స్టార్‌కు షాకిచ్చాడు. తొలి సెట్‌ను గెలుచుకున్న ఫెంగ్‌ను సేన్ రెండో సెట్‌లో నిలువరించే ప్రయత్నం చేశాడు. కానీ. ఒకదశలో 4-4తో స్కోర్లు సమం అయ్యాయి. కానీ, సేన్‌పై ఒత్తిడి పెంచిన చైనా ప్లేయర్ అలవోకగా మ్యాచ్ గెలుపొందాడు.

**రెండో సెట్ గెలుపొందినా..**

ఈ సీజన్‌లో అదరగొడుతూ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం నెగ్గిన సాత్విక్ చిరాగ్ జోడీ సైతం హాంకాంగ్ ఓపెన్ ఫైనల్లో పోరాడి ఓడింది. టైటిల్ పోరులో లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ ఛాంగ్(చైనా) ధాటికి తొలి సెట్ ఓడిన భారత ద్వయం.. రెండో సెట్‌లో సత్తా చాటి ప్రత్యర్థిపై పైచేయి సాధించింది. అయితే.. భారత ఆటగాళ్ల గేమ్ ప్లాన్‌ను పసిగట్టిన వాంగ్ ఛాగ్ నెట్ వద్ద చురుకుగా కదులుతూ పాయింట్లు రాబట్టాడు. దాంతో.. సాత్విక్, చిరాగ్‌లు మూడు సెట్ల మ్యాచ్‌ను 19-21, 21-14, 21-17తో చేజార్చుకున్నారు.

## హై జంప్ ఫైనల్లో సర్వేశ్..



**తొలి భారతీయుడిగా రికార్డు**

**టోక్యో:** ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత హై జంపర్ సర్వేశ్ కుశారే చరిత్ర సృష్టించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ పోటీల్లో సత్తా చాటుతూ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. టోక్యో ఒలింపిక్స్ విజేత గియన్‌మార్కో తంబేరిని వెనక్కి నెట్టిసి పతకానికి మరింత చేరువయ్యాడు. తద్వారా భారత్ నుంచి ఈ విభాగంలో ఫైనల్ చేరిన తొలి పురుష అథ్లెట్‌గా రికార్డు నెలకొల్పాడు సర్వేశ్.

జపాన్ రాజధాని టోక్యో వేదికగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో సర్వేశ్ కుశారే కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. ఆదివారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో తన బలాన్నంతా కూడదీసుకొని జంప్ చేశాడు. ఫైనల్ అర్హతకు నిర్ధేశించిన 2.16 మీటర్ల ఎత్తు దూకడంలో తొలి ప్రయత్నంలో విఫలం అయినప్పటికీ.. ఒత్తిడికి లోనవ్వలేదు సర్వేశ్. రెండో ప్రయత్నంలో 2.2 5 మీటర్ల ఎత్తు దుమికి ఫైనల్ బెర్తు సాధించాడు. సర్వేశ్‌తో కలిపి 13 మంది ఫైనల్ బెర్తు సొంతం చేసుకున్నారు. పతక వేటలో భారత స్టార్ మెరుగైన ప్రదర్శన చేయాలని యావత్ భారతం కోరుకుంటోంది.

## డిసెంబర్‌లో మ్యాచ్.. హఠాత్తుగా కన్నుమూసిన

# 'బాక్సింగ్ హిట్‌మ్యాన్'..!

**బ్రిటన్:** బ్రిటన్ బాక్సింగ్ దిగ్గజం రికీ హాటన్ కన్నుమూశాడు. ఈ డిసెంబర్‌లో రింగ్‌లోకి పునరాగమనం చేయాలనుకున్న ఆయన హఠాత్తుగా మరణించాడు. మాజీ వరల్డ్ ఛాంపియన్ అయన రికీ 46 ఏళ్లకే తుది శ్వాస విడువడంతో కుటుంబసభ్యులు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. రీ ఎంట్రీకి మ్యాచ్ సన్నద్ధలో ఉన్న రికీ మరణంపై మాంచెస్టర్ పోలీసులు స్పందించారు. ఉత్తర ప్రాంతంలోని హైడే ఏరియాలో ఆదివారం ఉదయం రికీ మృతదేహం లభించింది. ఆయన మరణం అనుమానాస్పందంగా అనిపించడంలేదు. పోస్ట్ మార్టం తర్వాత రికీ మృతికి దారితీసిన కారణాలు బయటకొస్తాయి అని తెలిపారు.





తన సూపర్ పంచ్‌లతో హిట్ మ్యాన్ అనే పేరు గడించిన రికీ హాటన్.. సుదీర్ఘ కెరీర్లో చాలా టైటిళ్లు గెలుపొందాడు. అతడు రింగ్‌లోకి దిగాడంటే ప్రత్యర్థులకు దడ పుట్టేంది. ఎదురైన వాళ్లనల్లా అలవోకగా మట్టికరిపిస్తూ.. అజేయంగా దూసుకెళున్న లెజెండ్ కొస్త్యా సుజుస్( రష్యా ఆస్ట్రేలియా ప్రొఫెషనల్ బాక్సర్)కు ఓటమి రుచి చూపించింది ఈయనే. 2005లో రికీ తన దూకుడైన ఆటతో సుజుస్ జైత్రయాత్రకు తెరదించాడు. అక్కడితో మొదలైన ఆయన విజయ ప్రస్థానం 2007 వరకూ కొనసాగింది.

రెండేళ్లుగా తిరుగులేని విజేతగా అవతరించాడు రీకీని లాస్ వేగాస్‌లో అమెరికా బాక్సర్ ఫ్లాయిడ్ మెవేదర్ జూనియర్ ఓడించాడు. ఆ తర్వాత ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్న రికీ ఐదేళ్లకు బాక్సింగ్‌కు వీడ్కోలు పలికాడు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ.. నేను చాలా గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్ని బాక్సింగ్ నాకు తాగుడు అలవాటు ఉండేది. అది కాస్త డ్రగ్స్‌కు దగ్గర చేసింది. దాంతో, నా జీవితం నా చేతుల్లో లేకుండా పోయింది అని గతంలో బీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రికీ వెల్లడించాడు.

'ఈరోజు మనం బ్రిటన్ బాక్సింగ్ దిగ్గజాన్ని మాత్రమే కాదు కోల్పోలేదు. ఒక స్నేహితుడు, మెంటార్, పోరాట యోధుడిని మిస్ అయ్యాం. రికీ నీ విలువైన సలహాలు, స్ఫూర్తినిచ్చే పోరాటాలు అన్నింటికీ కృతజ్ఞతలు. మమ్మల్ని ప్రోత్సహించి.. మాతో అసాధ్యాలను సైతం సాధ్యం చేయించినందుకు ధన్యవాదాలు' అని రికీ మృతిపట్ల బ్రిటన్ యువ బాక్సర్ తన ట్వీట్‌లోఅమిర్ ఖాన్ సంతాపం తెలిపాడు.



# మిరాయ్ సినిమాతో సెన్సేషన్..

టాకీస్: ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా మిరాయ్. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ప్రస్తుతం ఈ సినిమాలో నటించిన హీరోయిన్ రితికా నాయక్ గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ప్రస్తుతం తేజ సజ్జా నటించిన మిరాయ్ చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇందులో మంచు మనోజ్, శ్రియా కీలకపాత్రలు పోషించారు.

కథానాయికగా రితికా నాయక్ అదరగొట్టింది. అందం, అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. దీంతో ఆమె గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ సెర్చ్ చేస్తున్నారు. 27 అక్టోబర్ 1997న ఢిల్లీలోని ఒక మధ్యతరగతి ఒడియా కుటుంబంలో జన్మించింది ఈ అమ్మడు. ఢిల్లీ పోలీస్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించి, ఆపై మాస్టర్స్ కోసం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చేరింది. 2019లో, రితిక ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ సీజన్ 12 గెలుచుకుంది. ఆ తర్వాత మోడలింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. 2022లో విశ్వక్ సేన్ నటించిన అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. 2023లో హాయ్ నాన్న చిత్రంలో నాని కూతురి పాత్రలో కనిపించింది. ఇటీవల విడుదలైన తెలుగు ఫాంటసీ చిత్రం మిరాయ్‌లో కథానాయికగా కనిపించింది. ఇందులో విభ పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. ఆమె నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు మేకర్స్. మిరాయ్ చిత్రంలో తేజ సజ్జా, మంచు మనోజ్,శ్రియ కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్‌లు నిర్మించారు.

## రామోజీ ఫిల్మ్ సిటీలో ఎస్ఎస్ఎంబీ29..

### మొదలైన కొత్త షెడ్యూల్



టాకీస్: సూపర్ స్టార్ మహేశ్ బాబు, ఎస్.ఎస్. రాజమౌళిల కాంబినేషన్‌లో వస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం ఎస్ఎస్ఎంబీ29 షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కెన్యా అడవుల్లో యాక్షన్ సన్నివేశాలను పూర్తి చేసుకున్న చిత్రబృందం, ఇప్పుడు హైదరాబాద్‌కు చేరుకుంది. ఈ షెడ్యూల్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించినట్లు సమాచారం. సుమారు రూ. 50 కోట్లతో నిర్మించిన ఈ సెట్ కాశీ నగరాన్ని పోలి ఉందని, ఇందులో నదీ తీరాలు, ఘాట్‌లు, పురాతన దేవాలయాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఈ సెట్‌లో మహేశ్ బాబుతో పాటు ఇతర ప్రధాన నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ అక్టోబర్ 10 వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ చిత్రానికి 'గ్లోబ్ ట్రాటర్' అనే టైటిల్‌ను జోడించినట్లు తెలుస్తోంది. మహేశ్ బాబు ఈ సినిమాలో ప్రపంచాన్ని చుట్టేసే సాహసికుడిగా కనిపించనున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా 2026 చివరిలో విడుదలయ్యే అవకాశం ఉండగా.. ఈ ఏడాది నవంబర్‌లో సినిమా టీజర్ విడుదల కానుంది.

## 'మిరాయ్' బాక్సాఫీస్ సునామీ..

### రెండు రోజుల్లోనే 55.60 కోట్లు



టాకీస్: తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాస్తోంది. విడుదలైన రెండు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 55.60 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించింది. 'హనుమాన్' సినిమాతో పాన్-ఇండియా స్టార్‌గా మారిన తేజ సజ్జ 'మిరాయ్'తో మరోసారి తన స్టార్‌డమ్‌ను నిరూపించుకున్నారు. సెప్టెంబర్ 12న విడుదలైన 'మిరాయ్' తొలి రోజు నుంచే అద్భుతమైన వసూళ్లను రాబడుతుంది. సినిమా మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 27.20 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించిన ఈ చిత్రం రెండో రోజు రూ. 28.40 కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించింది. దీంతో రెండు రోజుల్లోనే ఈ చిత్రం రూ.50 కోట్ల మార్క్‌ను దాటడం విశేషం. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై సుమారు రూ. 60 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. 'మిరాయ్' సినిమాకు విజువల్స్, కథ, మరియు నటీనటుల నటనకు మంచి స్పందన రావడంతో, వారాంతంలో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది.



## 'ఉస్తాద్' సెట్ నుంచి పవన్ కళ్యాణ్‌తో రాశీ ఖన్నా సెల్ఫీ..

### 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ పూర్తి చేసుకున్న పవన్ కళ్యాణ్

### పవన్‌తో తీసుకున్న సెల్ఫీని పంచుకున్న హీరోయిన్ రాశీ ఖన్నా

టాకీస్: జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకవైపు రాజకీయాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు సినిమా షూటింగ్‌లను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'కు సంబంధించి తన పాత్ర చిత్రీకరణను తాజాగా పూర్తి చేశారు. ఈ విషయాన్ని చిత్ర కథానాయిక రాశీ ఖన్నా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. పవన్ కళ్యాణ్‌తో కలిసి సెట్‌లో తీసుకున్న ఒక సెల్ఫీని తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసిన రాశీ ఖన్నా, ఆయనతో కలిసి పనిచేయడంపై తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో పవన్ కళ్యాణ్ గారి షూటింగ్ పూర్తయింది. ఆయనతో కలిసి ఈ సినిమాలో నటించడం ఒక అద్భుతమైన అనుభూతి. ఇది నాకు దక్కిన నిజమైన గౌరవం. ఈ జ్ఞాపకాన్ని ఎప్పటికీ మర్చిపోలేను" అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ఫొటోలో పవన్ కళ్యాణ్ సెల్ఫీ తీస్తుండగా, రాశీ ఖన్నా చిరునవ్వుతో కనిపించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో రాశీ ఖన్నా 'శ్లోక' అనే కీలక పాత్రలో నటిస్తున్నారు. పవన్ కళ్యాణ్, రాశీ ఖన్నా కాంబినేషన్‌లో వస్తున్న మొదటి సినిమా ఇదే కావడం విశేషం. ఈ చిత్రంలో శ్రీలీల మరో ముఖ్య పాత్రలో కనిపించనుండగా, ప్రకాశ్‌రాజ్, నవాబ్ షా, గౌతమి వంటి భారీ తారాగణం నటిస్తోంది.

ఇక సినిమాల విషయానికొస్తే, రాశీ ఖన్నా ప్రస్తుతం 'తెలుసు కదా' చిత్రంతో పాటు విక్రాంత్ మాస్సే సరసన 'తలఖోన్ మే ఏక్' అనే బాలీవుడ్ సినిమాలో నటిస్తున్నారు. అలాగే, ఈ ఏడాది డిసెంబర్‌లో 'ఫర్జీ 2' వెబ్ సిరీస్ షూటింగ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు, పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఓజీ' సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## బ్లూ చీరలో మైండ్ బ్లాక్ చేస్తున్న వయ్యారి నభా నటేష్

టాకీస్: ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే క్లిక్ అయిన హీరోయిన్ నభా నటేష్. 2018లో సుధీర్ బాబు నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయమైంది అందాల భామ నభా నటేష్. అంతకు ముందు కొన్ని కన్నడ సినిమాల్లో మెరిసిందీ అందాల తార. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైందీ అందాల తార. ఇస్మార్ట్ శంకర్ తన అందం నటనతో ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. డిస్కో రాజా, అదుగో, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో తదితర సినిమాల్లో నటా నటేష్ అభినయానికి మంచి మార్కులు పడ్డాయి. కానీ ఆ సినిమాలేమీ హిట్ కాలేదు. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి. అదే సమయంలో ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు తిరిగి కోలుకొని వరుసగా సినిమాలను లైనప్ చేసింది. కానీ ఈ అమ్మడు ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం దక్కించుకోలేకపోతోంది. చివరిగా డార్లింగ్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతోంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిస్తుంది. ఆఫర్స్ అందుకోవడంలో వెనకబడిన అందాలతో అభిమానులను కవ్వించడంలో మాత్రం ఈ భామ తోపే.. కెరీర్ మంచి ఫాంలో ఉ ండగానే యాక్సిడెంట్ కారణంగా సినిమాలకు దూరమైన ఈ వయ్యారి.. కొన్నాళ్లు సినిమాలకు దూరమయ్యింది. ప్రస్తుతం బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటూ బిజీగా ఉ ంటుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. హీరోయిన్ నభా నటేష్. ప్రస్తుతం యంగ్ హీరో నిఖిల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న స్వయంభు చిత్రంలో నటిస్తుంది. ఇందులో సంయుక్త మీనన్ సైతం కథానాయికగా నటిస్తుంది.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.